V6 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

మంగళవారం

28-01-2025

సంపుటి : 01 | సంచిక : 266 | పేజీలు : 12 | వెల : 5/-

తెలంగాణ / ఆంధ్రప్రదేశ్








## వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**విశ్వంభర, ఎల్బీనగర్:** రోడ్డు దాటుకుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దిల్ సుఖ్ నగర్ లోని పుల్లా రెడ్డి స్వీట్ హౌస్ ముందు గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ అయ్యి మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసిన యెడల 8712662305, 8712662358 నెంబర్ లకు ఫోన్ చేసి తెలుపగలరని పోలీసులు అన్నారు.

## ఘనంగా వాసవి మాత మాలధారణ



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం వాసవి మాలాధారణ కార్యక్రమం మొట్టమొదటిసారిగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది ఆర్యవైశ్యులు దీక్ష స్వీకరించారు. దేవాలయ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 31న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని ఐదు రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కుంకుమార్చనలు, వాసవి మాత పారాయణం, లలితా పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణంతోపాటు, అమ్మవారికి ఒడి బియ్యం పోయటం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30న పెద్ద ఎత్తున సాయంత్రం శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి మాలాధారణ భక్తులు పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, ఈగ దయాకర్, బిక్కుమల్ల కృష్ణ, నూక రవిశంకర్, మంచాల శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, తోట రమేష్, బజ్జూర్ శ్రీనివాస్, డోగుపర్తి ప్రవీణ్, గుమ్మడవెల్లి శ్యామ్, చిలుకల స్వాతి శ్రీనివాస్, దేవరశెట్టి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ రాకెట్ కేసులో మరో నిందితుడు అరెస్ట్



**విశ్వంభర, ఎల్బీనగర్:** సరూర్ నగర్ లోని అలకనంద ఆసుపత్రిలో జరిగిన కిడ్నీ మార్పిడి సంఘటన లో సరూర్ నగర్ పోలీసులు మరో నిందితున్ని అరెస్టు చేశారు. ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరులోని మిలిటరీ కాలనీకి చెందిన పెరుమళ్ళ రాజశేఖర్ (59) చెన్నైలోని పెరుమ్ బాలం, నూకంపాలయం లో ఉంటూ సవిత మెడికల్ కాలేజీలో డాక్టర్ గా పనిచేస్తున్నాడు. విచారణలో ఇతని పాత్ర ఉండడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు. రాజశేఖర్ ఈ కేసులో ఏ 13 గా ఉన్నాడన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి




**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. రాజేంద్ర బాబు, ఎం వి నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ కార్డులపై నగదు రహిత, నాణ్యమైన వైద్యం అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో అందించాలని, మార్చి 2024 నుండి రిటైర్ అయిన పెన్షనరీ ప్రయోజనాలు నేటికీ అందక, ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న విధంగా గ్రాట్యుటీ 20 లక్షలు చెల్లించాలని మెడికల్ అలవెన్స్ రూ. 600 ల నుండి రూ. 3000 లకు పెంచి పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్‌గా నరసింహ



**విశ్వంభర, మహేశ్వరం:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ నరసింహ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితు లయ్యారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చినందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఛైర్మన్ నగరగారి ప్రీతం, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి లకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రజా ప్రభుత్వంలో ప్రతిపక్షానికి స్థానం లేకుండా చేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీతో ఎస్సీలకు మంచి పదవులు దక్కుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రాయిల్, ఒత్తుల రఘుపతి, సిహెచ్ యాదయ్య,ఆవుల యాదయ్య, మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, నాయక్,బొక్క భూపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,రాజు నాయక్,సేవ్యా నాయక్, చేపంగి ప్రవీణ్, లాజర్, నర్సింహా నాయక్ అర్జున్ నాయక్, రాజు గొల్లూరి, తదితరులు పాల్గొన్నారు.

## 'సమాచార హక్కు'ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**విశ్వంభర, హైదరాబాద్:** సమాచార హక్కు వికాస సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి అధ్యక్షతన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించిన ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక సీఎండీ డాక్టర్ కాచం సత్యనారాయణ, డాక్టర్ యార్ర మాద కృష్ణారెడ్డి కలిసి ఆవిష్కరించారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ మాట్లాడుతూ అవినీతి నిర్మలనలో కొరకు సమాచార హక్కు చట్టంను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్న వికాస సమితి కృషి అభినందనీయమని అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేధావులు విద్యావంతులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలోని పాలకులు సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరించారని ఆ తీరు సరైంది కాదని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారదర్శకత పాలన కొరకు, అవినీతి రహిత అధికారులను నియమించడం ద్వారా రేవంత్ రెడ్డి నిర్ణయాలు అభినందనీయమని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని, ప్రజా పాలన నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం సమాచార కమిషనర్లను పారదర్శకంగా నియమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీ3



న్యూస్ చానల్, విశ్వంభర సీఎండీ డాక్టర్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పథకాలు అర్హులు పొందాలని, ప్రజా సంక్షేమ పథకాలు సద్వినియోగం అయ్యేలా సమాచార కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో చూడాలని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎట్క హేమలత, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోదుమూరి దయాకర్ రావు, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుంద రెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల సురేందర్ రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు దండా వెంకట్ రెడ్డి, సూర్యాపేట జిల్లా గౌరవాధ్యక్షులు తంగెళ్ల లక్ష్మీకాంత్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బంగారు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంతో పారదర్శకత, జవాబుదారీ తనం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** సమాచార హక్కు చట్టంతో పారదర్శకత, జవాబుదారీ తనం పెరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కొదుమూరి దయాకర్ రావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అవినీతి నిర్మూలన కోసం సమాచార హక్కు చట్టంను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్న వికాస సమితి కృషి అభినందనీయమని అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేధావులు విద్యావంతులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పారదర్శకత పాలన కొరకు అవినీతి రహిత అధికారులను కీలక స్థానాల్లో నియమించడం ద్వారా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు ప్రజలకు మేలు చేయనున్నాయని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు హేమలత, వేమిశెట్టి వెంకటేశ్వరరావు. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరి శివ, జిల్లా కార్యదర్శి కిన్నెర ఉపేందర్ రావు, కోదాడ నియోజక వర్గ అధ్యక్షుడు పగిడిపల్లి ఏసుపాదం, కోదాడ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి బాజీ, కోశాధికారి పాతకోటి రామారావు, సంతోష్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**మంత్రి సీతక్క**



**విశ్వంభర, హైదరాబాద్:** పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయన్న కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. నూతన పథకాలతో గ్రామాల్లో పండగ వాతావరణం కన్పిస్తుంటే కేటీఆర్ ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. కొత్త పథకాలను కేవలం ఒక్క గ్రామానికే పరిమితం చేసినట్లుగా కేటీఆర్ భ్రమలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు నూతన పథకాలను విజయవంతంగా ప్రారంభిస్తే కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఒక గ్రామంలో పథకాల అమలును లాంఛనంగా మొదలు పెట్టి ఇతర గ్రామాలకు విస్తరిస్తారన్న ఇంగిత జ్ఞానం లేకపోతే ఏలా అని ప్రశ్నించారు. అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్షమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సబ్సిడి గ్యాస్ సిలిండర్ పథకాలు అర్హులందరికి అందడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే కేటీఆర్ పని అని మండిపడ్డారు. కేటీఆర్ కు ఆవేశమెక్కువ..ఆలోచన తక్కువ అని ఎద్దేవ చేసారు. బీఆర్ఎస్ లాగా ఎన్నికల లబ్ధి కోసం తాము పథకాలు అమలు చేయడం లేదన్న విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. దళిత గిరిజన కుటుంబాలకు ముడెకరాల భూమి, అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు, మైనారిటీలకు మైనారిటి బంధు హామీని ఎంత మేర నెరవేర్చారని ప్రశ్నించారు. గత సీఎం కేవలం చింతమడకకే సీఎం అయినట్లు వ్యవహరించి..ప్రతి ఇంటికి పది లక్షలు పంచి పెట్టారని మండిపడ్డారు. కానీ తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. గత పదేండ్లలో పేదల గృహనిర్మాణాన్ని విస్మరించి, కొత్త రేషన్ కార్డులను ఇవ్వని మీరు ఇప్పుడు మాయమాటలు చెబితే ప్రజలు నమ్మె పరిస్థితి లేదని మంత్రి సీతక్క అన్నారు.

## పదవి విరమణ కౌన్సిల్ సభ్యులకు సన్మానం

**మాజీ ఎమ్మెల్యే గండ్ర. వెంకటరమణారెడ్డి**




**విశ్వంభర, భూపాలపల్లి:** ఐదు సంవత్సరాల ప్రజా సేవకై పనిచేసి పదవి విరమణ పొందుతున్న భూపాలపల్లి పురపాలక సంఘం సభ్యులకు నిర్వహిస్తున్న సన్మాన సభ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పదవులు ఎవరికి శాశ్వతం కాదనా, ప్రజలలో మనకు పేరు మాత్రమే శాశ్వతమని, మనం చేసే పని పది మందికి మంచి చేసేలా ఉండాలి కాని పది మంది ఇబ్బంది పడేలా ఉండకూడదన్నారు. ఈ ప్రాంతం యొక్క అభివృద్ధి కొరకు చేనట్టువంటి పనిని ఎంతో నిబద్ధతతో పూర్తి చేశాం. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే భూపాలపల్లి మున్సిపాలిటీ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు ఇచ్చిన సంతృప్తి నాకు కేసీఆర్ నాయకత్వంలో కలిగింది. అభివృద్ధి అంటే శంకుస్థాపనల రాళ్ళు వేసి తృప్తి చెందడం కాదు, ఆ పని పూర్తి అయి ప్రజలకి ఉపయోగపడినప్పుడే దానికి సరియైన సార్థక దొరుకుతుంది. నేను ఎమ్మెల్సీ గా, ఎమ్మెల్యే గా భూపాలపల్లి చిన్న కుగ్రామాన్ని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసే క్రమంలో భూపాలపల్లి జిల్లా కేంద్రాన్ని నాలుగు పక్కలా అభివృద్ధి చెందేలా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ భూపాలపల్లి అభివృద్ధికి కృషి చేశానని గర్వంగా చెప్తున్నానని అన్నారు. భూపాలపల్లి కి ఐటీఐ కళాశాల, బస్ డిపో, డిగ్రీ కళాశాల, మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, భూపాలపల్లి మున్సిపాలిటీ లో రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్, మిని స్టేడియం నిర్మాణం, సింగరేణి కార్మికులకు 2000 క్వార్టర్స్ అందులో 1000 డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించడం జరిగింది. భూపాలపల్లి పట్టణ నడి బొడ్డు నుండి నేషనల్ హైవే పోవడం తో ఎక్కువ రద్దీ కలిగి ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారని నితిన్ గడ్కరీ కి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రులను కలిసి, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో బైపాస్ రోడ్డు మంజూరు చేయించి, సర్వే కూడా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గండ్ర యువసేన పాల్గొన్నారు.

## మాజీలు అయినా ప్రజల్లోనే ఉండాలి

**ఎంపీ ఈటెల రాజేందర్**



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో నారాయణ గార్డెన్లో సోమవారం జరిగిన మున్సిపాలిటీ పాలకవర్గం ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై మున్సిపాలిటీ పాలకవర్గం ఉద్దేశించి మాట్లాడుతూ మాజీలు అయినా ప్రజల మధ్యలో ఉండాలని ఆయన అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా మా పదవి అయిపోయింది లే అనుకోకుండా ప్రజల మధ్యలో ప్రజల సమస్యలు తెలుసుకుని మీ దృష్టికి వచ్చిన అధికారులను సమస్య తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, హరి వర్ధన్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి, మాజీ ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్స్ ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, ఘట్కేసర్ ప్రజలు, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నా ను విజయవంతం చేద్దాం

**– అధ్యక్షుడు గురువయ్య యాదవ్**



**విశ్వంభర, తిప్పర్తి:** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా మంగళవారం 28 న నల్గొండ క్లాక్ టవర్ వద్ద నిర్వహించే "మహా ధర్నా" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఇండ్లూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డమీది గురవయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నలగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అడ్డగోలుగా నిర్మాణాలు పట్టించుకోని కమిషనర్ సారూ..



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రయాణ ప్రాంగణం ఎమ్మెస్ బేకరీ దగ్గర అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. ఘట్కేసర్ మున్సిపాలిటీ లో టౌన్ ప్లానింగ్ అధికారులు లేక అందుబాటులో ఉన్న వాళ్లకు నాలుగైదు మున్సిపాలిటీలు ఇవ్వడం, వాళ్లు ఘట్కేసర్ మున్సిపాలిటీకి రాకపోవడం అక్రమ దారులకు వరంగా మారింది. అక్రమ షెడ్ల నిర్మాణదారులు అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెట్టినట్టు కూడా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కనుసైగల మీదనే ఇలాంటివి పర్మిషన్ లేకుండా జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే తూతూ మంత్రంగా నోటీసులు జారీచేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్లు అక్రమ నిర్మాణాల పైన దృష్టి సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతు సంఘం, దేవాలయ కమిటీ అధ్యక్షులకు సన్మానం



**విశ్వంభర, సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డిలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో రైతు సంఘం దేవాలయ కమిటీ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్ మాజీ సర్పంచులు శంకర్, హనుమంత్ రెడ్డి, మొగులయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, యాదవ్ మోహన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఆకుల సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సూర్యనారాయణ, విజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్తయ్య, ప్రవీణ్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, రాములు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వేసవిలో విద్యుత్తు కోతలు ఉండకూడదు



**విశ్వంభర, మహబూబాబాద్:** రానున్న వేసవిలో నిరాటంకంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి నోడల్ స్థాయి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయాలని ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ఈ క్రమంలో రానున్న వేసవిలో మెరుగైన విద్యుత్ అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 16 జిల్లాల్ల పరిధిలో నియమించిన నోడల్ అధికారులు తమ పరిధిలోని అన్ని జిల్లాలను ఈ నెల 29 నుంచి పర్యవేక్షించున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 29 న వేసవి కాలానికి సంబంధించి విద్యుత్ కార్యాచరణ ప్రణాళిక (సమ్మర్ యాక్షన్ ప్లాన్) పై సమీక్షా సమావేశాన్ని మహబూబాబాద్ సర్కిల్ నోడల్ అధికారి ఆర్. శ్రీధర్/డి.ఈ, క్వాలిటీ కంట్రోల్ చేపడతారు. ఇట్టి సమావేశంలో ప్రతి జిల్లా నోడల్ అధికారి తన పరిధిలోని ట్రాన్స్కో అధికారి, సర్కిల్ ఎస్ఈ సమక్షంలో సర్కిల్ పరిధిలోని సంబంధిత సర్కిల్ అధికారులతో సర్కిల్ కార్యాలయంలో సమీక్షా నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పురోగతిలో ఉన్న పనులు, ఇంకను మార్గ నిర్దేశనం చేయనున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**విశ్వంభర, దోమ:** దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన బోయిని అనురాధకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశన్న గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని అన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అనారోగ్యానికి గురైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిని రాఘవేందర్, నల్ల సాయిలు, జహంగీర్, బుసని వెంకటయ్య, రహీం, గుడ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్‌ని పునరుద్ధరించాలి




**విశ్వంభర, సైదాబాద్:** పి.ఆర్.టి.యు టీఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ ని పునరుద్ధరించాలని కోరుతూ పి.ఆర్.టి.యు టీఎస్ సైదాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో సైదాబాద్ మండల ఎమ్మార్వో జయశ్రీ కి మంగళవారం మండల అధ్యక్షులు అంజనేశ్వర్, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, రాష్ట్ర బాధ్యులు సాంబశివరావు, మండల బాధ్యులు రఘువీర్ రెడ్డి, దామోదర్ రెడ్డి కలిసి మెమోరాండం ఇచ్చారు.

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
మంగళవారం
28-01-2025
సంపుటి : 01 | సంచిక : 266 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
CMD



# నేడే రైతు మహాధర్నా

కాంగ్రెస్ ప్రభుత్వంపై
బీఆర్ఎస్ మోగిస్తున్న జంగ్ సైరన్

- కష్టాల్లో ఉన్న అన్నదాత కోసం కేటీఆర్ యుద్ధం
- నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లో మహాధర్నా
- భారీగా తరలొచ్చేందుకు సిద్ధమవుతున్న రైతన్నలు
- మహాధర్నాకు విస్తృత ప్రచారం కల్పించిన బీఆర్ఎస్ నాయకులు

**విశ్వంభర, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచే తొలి సీఎం కేసీఆర్.. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, సాగునీరు, పెట్టుబడి సాయంగా రైతుబంధు, రైతు బీమా, సకాలంలో ఎరువులు, విత్తనాలు, పంటల కొనుగోళ్లు, వెనువెంటనే చెల్లింపులు ఇలా సాగుమడిలో రైతన్నను కేసీఆర్ నిరంతరం వెన్నుతట్టి ప్రోత్సహించారు. దీంతో దేశంలో రాష్ట్రం, రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యవసాయంలోనే అనతికాలంలోనే అగ్రభాగాన నిలిచింది. దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన జిల్లాగా నల్లగొండ చరిత్రకెక్కింది. ఏ ఊరు చూసినా పచ్చని పొలాలతో కళకళలాడింది. రైతుల మోకాళ్లో వెలుగులు నిండాయి. కేసీఆర్ పాలనలో ఉమ్మడి జిల్లాలో 13లక్షల ఎకరాల నుంచి 23 లక్షల ఎకరాలకు సాగుభూమి విస్తరించింది. దీంతో ఒక్కో సీజన్‌లో 40లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం ఉత్పత్తి జరిగింది.కేసీఆర్ పాలనలో వ్యవసాయ రంగంలో అత్యధిక లబ్ధి పొంది న జిల్లాగా నల్లగొండ అవతరించింది.. మిగతా5లో...

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మభ్యపెడుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేడు నల్లగొండ పట్టణంలో మహా ధర్నా చేపట్టనుం.రైతు భరోసాను రూ.15 వేల నుంచి రూ.12 వేలకు కుదించడం, రూ.4 వేల పింఛన్, మహిళలకు రూ.2500, విద్యార్థినులకు స్కూటీలు వంటి పథకాలను అమలు చేయడం లేదని, వాటిపై ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఈ మహాధర్నాను తలపెట్టింది. అసంపూర్తి రుణమాఫీ, కోతల రైతు భరోసాలతోపాటు బోనస్ ఎగవేత తదితర అంశాలపై రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు నల్లగొండ క్లాక్‌టవర్ వేదికగా నేడు జంగ్‌సైరన్ మోగించనుంది. రైతు మహాధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకున్నా బీఆర్ఎస్ హైకోర్టు తలుపుతట్టి అనుమతులు సాధించింది. హైకోర్టు ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహాధర్నాకు సిద్ధమైంది.అయితే ఈ ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.



ధర్నా ఏర్పాట్లు పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

యూనివర్సిటీలు
## స్వతంత్రంగా ఉండాలి

- వీసీలుగా బ్యూరోక్రాట్స్‌ను నియమించాలనుకోవడం సరికాదు
- యూజీసీ గైడ్‌లైన్స్.. ప్రైవేటైజేషన్‌ను ప్రోత్సహిస్తున్నాయి
- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి.. వాటిని వ్యతిరేకిస్తున్నాం
- తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి



5

మధ్యాహ్న భోజన పథకంలో
## కీలక మార్పులు చేయాలి

- మెనూలో చేయాల్సిన మార్పులపై పలు సూచనలు
- తెలంగాణ ప్రభుత్వానికి విద్యా కమిషన్ నివేదిక
- సీఎస్ శాంతికుమారికి నివేదిక సమర్పించిన కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి



5

తెలంగాణ ఆర్టీసీలో మోగిన
## సమ్మె సైరన్..

21 డిమాండ్లతో ఎండీ సజ్జనార్‌కు నోటీసులు
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తోంది
ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదు
ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయాలని ప్రభుత్వం ప్రయత్నం
డిమాండ్లు నెరవేర్చకుంటే ఫిబ్రవరి 9 నుంచి సమ్మెకు దిగుతాం
బస్ భవన్ వద్ద భారీగా పోలీసుల మోహరింపు



5

## రేషన్ ఇచ్చేది కేంద్రమైతే.. రాష్ట్ర ప్రభుత్వం ఫొటో ఎందుకు?

- కేంద్ర సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం పేర్లనే రాష్ట్రాలు పెట్టాలి
- పేదల ఇళ్ల కోసం కాకుండా పేర్ల కోసం కాంగ్రెస్ నేతలు పాకులాడుతున్నారు
- ఇస్తామన్న ఆరు గ్యారంటీలు ఇంకా ఎందుకు అమలు చేయట్లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**విశ్వంభర, హైదరాబాద్:** కేంద్ర సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం పేర్లనే రాష్ట్రాలు పెట్టాలని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే ఇందిరమ్మ పేరు.. మిగతా5లో...

రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు
## పదహారేళ్లలోపు పిల్లలను అనుమతించొద్దు

సినిమా థియేటర్లకు హైకోర్టు ఆంక్షలు



**విశ్వంభర, హైదరాబాద్:** సినిమా థియేటర్లకు పదహారేళ్లలోపు పిల్లలు వెళ్లే సమయ వేళలపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పదహారేళ్లలోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు అన్ని వర్గాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది. సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేశారు. వేళాపాలా లేని షోలకు పిల్లలు వెళ్లడం వల్ల వాళ్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం.. ఈ నిర్ణయం తీసుకుంది.తదుపరి విచారణను ఫిబ్రవరి 22కు వాయిదా వేసింది.

అర్హులందరికీ
## రైతు భరోసా జమ చేస్తాం

- తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో విడుదల
- మొదటిరోజు 15,414 కొత్త రేషన్ కార్డులు జారీ
- 20,336 మంది భూమిలేని కూలీలకు నిధులు విడుదలయ్యాయి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**విశ్వంభర, హైదరాబాద్:** రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా సొమ్ము విడుదల చేస్తున్నట్లు చెప్పారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. 577 మండలాల్లోని 9,48,333 ఎకరాలకు గాను రూ.530 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా.. మిగతా5లో...

## మే 15 నుంచి సరస్వతీ నది పుష్కరాలు

- పుష్కరాల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు
- స్నాన ఘట్టాలు, డ్రైనేజీల నిర్మాణం, రోడ్ల విస్తరణకు ఈ నిధులు వినియోగించనున్నాం : దేవాదాయ శాఖ కొండా సురేఖ



**విశ్వంభర, హైదరాబాద్:** అత్యంత వైభవంగా సరస్వతీ నది పుష్కరాలు నిర్వహిస్తామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ మేరకు పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. స్నాన ఘట్టాలు, డ్రైనేజీల నిర్మాణం, రోడ్ల విస్తరణకు ఈ నిధులు వినియోగించనున్నారు.

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

అంతేగా!



## అన్నివర్గాల కోసం పనిచేసే వ్యక్తి మందకృష్ణ మాదిగ

- సామాజికవేత్త.. సామాజిక విప్లవకారుడు, ఒక మంచి మనిషి
- 30 ఏళ్లుగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నారు
- తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా భారత దేశంలో ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన వ్యక్తి
- లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి మద్దతిస్తున్నాం
- వైశ్య వికాస వేదిక ఛైర్మన్ డా.కాచం సత్యనారాయణ



5

స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ స్థలాలు, పార్కుల్లో
## 'హైడ్రా' బోర్డులు

- 2024 జులై తర్వాత అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- అధికారులకు కమిషనర్ రంగనాథ్ ఆదేశాలు

5



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 115 | ₹ 137 |
| స్కిన్‌తో | స్కిన్‌లెస్ |
| ₹ 199 | ₹226 |

# బస్సులు ఆగిపోనున్నాయా..

- సమ్మెకు నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ సంఘాలు
- తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- ప్రభుత్వం ఏర్పడి 14నెలలైనా పట్టించుకోవడం లేదని ఆరోపణ
- ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్టీసీ డ్రైవర్లనే కొనసాగించాలని డిమాండ్
- టీఎస్ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఆందోళన




తెలంగాణ ఆర్టీసీ లో సమ్మె ఛాయలు కనిపిస్తున్నాయి. తాజాగా యాజమాన్యానికి ఆర్టీసీ కార్మిక సంఘాలు సమ్మె నోటీసులు ఇచ్చాయి. సోమవారం హైదరాబాద్ లోని ఆర్టీసీ భవన్లో ఆర్టీసీ జేఏసీ నాయకులు ఆర్టీసీ ఉన్నతాధికారిని కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు చెల్లింపులు వంటి తదితర అంశాలతో పాటు మొత్తం 21 డిమాండ్లతో యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేందుకు 45 రోజుల గడువు ఇస్తున్నామని ఆలోపు పరిష్కారం చూపకపోతే వచ్చే నెల 9న లేదా ఆ తర్వాత మొదటి డ్యూటీ నుంచి రాష్ట్రంలోని అన్ని డిపోలలోని కార్మికులమంతా సమ్మెబాట పడతామని నోటీసుల్లో హెచ్చరించారు.

## 14నెలలైనా పట్టించుకోవడం లేదు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 14 నెలలైన ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లుగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే.. సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు వెంటనే చెల్లించాలని కూడా వారు డిమాండ్ చేశారు. వీటిని నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని కార్మిక సంఘాలు నోటీసుల్లో పేర్కొన్నాయి. అలాగే ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన మహిళలకు ఉచిత బస్సు పథకం కారణంగా పనిభారం కూడా పెరిగిందని కార్మికులు వాపోతున్నారు. ప్రభుత్వంలో విలీనం, 2021 పీఆర్సీ, 2017 వేతన పెండింగ్ బకాయిల సమస్యలు పరిష్కారం కాలేదని జేఏసీ నేతలు ప్రధానంగా ఆరోపించారు.45 రోజుల్లోగా తమ సమస్యలను పరిష్కరించాలని లేకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్టీసీ డ్రైవర్లనే కొనసాగించాలి

మరోవైపు.. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో డిపోలను ప్రభుత్వం ప్రైవేటు సంస్థల చేతుల్లో పెడుతుందని జేఏసీ నేతలు ఆరోపించారు. ప్రైవేటు కంపెనీల ద్వారా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావడం వల్ల ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ఆర్టీసీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండి పడుతున్నారు.ఈవీ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

## ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి..

ఆర్టీసీలో కొత్తగా ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకువస్తున్నారు. ఈ బస్సు, అందులో పని చేస్తున్న డ్రైవర్ ఆర్టీసికి సంబంధం లేనివని జేఏసీ సమ్మె నోటీసుల్లో పేర్కొంది. ఈ బస్సు మీద ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రైవేటు వ్యక్తులకే చెందుతోంది. అందువల్ల ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసి అందజేయాలని అప్పుడు మాత్రమే ఆర్టీసీ ప్రవేటీకరణకు దారి మూసుకుపోయే అవకాశం ఉంటుందన్ని, ఆర్టీసీ డీజీల్ ఘస్సులను రెట్రో ఫిట్ మెంట్ పాలసీపై ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే విధానాన్ని మానుకోవాలన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న జీవో 961 జారీ చేయసి ఏళ్లు గడుస్తున్నా ఆ సమస్య ఇంకా పరిష్కారం కావడం లేదని వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కండక్టర్, డ్రైవర్లు తమ ఉద్యోగ విషయంలో అభద్రతా భావానికి లోనవుతున్నారని వారిపై మేనేజిమెంట్, చెకింగ్ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని దాంతో అనేక మంది పని ఒత్తడితో డ్యూటీలోనే గుండెపోటుతో పక్షవాతానికి గురై స్టీరింగ్ మీదనే ప్రాణాలు వదిలిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. కార్మికుల సమస్యల సత్వర పరిష్కారానికి మేనేజ్మెంట్ వెంటనే చర్యలు తీసుకోవాలని సమ్మె నోటీసులో పేర్కొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తీరలేదు..

సర్వీసుల్లో ఉన్నవారి సమస్యలే కాదు.. రిటైర్డ్ అయిన వారి సమస్యలు ఇంకా తీరనే లేదని, పెండింగ్‌లో బకాయిలు, అడుగు పడని పేస్కేళ్లు, చెల్లించని సీసీఎస్ బకాయిలు, డీఏ బకాయిలు, యూనియన్ల ఏర్పాటు, ప్రభుత్వంలో విలీనం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాల సవరణ ఎన్నో హామీలు ఇచ్చారని ఆర్టీసీ జేఏసీ పేర్కొంది. తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాలకు గుర్తింపు లేదు. భవిష్యత్తులో ఆర్టీసీ కార్మిక సంఘాలు ఉండవంటూ చెప్పే ప్రయత్నం గతంలో జరిగింది. ఈ క్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు యాజమాన్యానికి నోటీసులు ఇచ్చాయి. ఇప్పటికే ఆర్టీసీలో కార్మికులను గుర్తించాలంటూ కొన్ని యూనియన్లు లేబర్ కమిషన్ కు వెళ్లాయి. దానికి సంబంధించి హైకోర్టులో కొంత ఇష్యూ నడుస్తోంది.

## గత ప్రభుత్వ హయాంలో సుదీర్ఘ సమ్మె..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కార్మికులు సుదీర్ఘ సమ్మె నిర్వహించారు. అప్పటి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. అయితే సమ్మె సమయంలో పలువురు కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం అప్పట్లో సంచలనమైంది. ఇక, 2023 చివర్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్‌ను ఓడించడంలో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి డిమాండ్లపై ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వం స్పందించే అవకాశం ఉంది. లేనిపక్షంలో సమ్మె చేసే ఆలోచనలో ఆర్టీసీ సంఘం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సమ్మెకు ఆర్టీసీ ఉద్యోగులు సహకరిస్తారా లేదా అనేది ఉత్కంఠంగా మారింది.

## ప్రభుత్వం,యాజమాన్యం పరిష్కరించాల్సిన డిమాండ్స్:

1 ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

2 ఆర్థికపరమైన అంశాలను అమలు చేస్తూ, ప్రస్తుత సౌకర్యాలను కొనసాగిస్తూ, ప్రభుత్వంలో విలీనం చేయాలి. 2021 వేతన సవరణ అమలు చేస్తూ, ప్రభుత్వోద్యోగులతో సమానంగా జీతాలు అమలు చేయాలి. 2017 వేతన సవరణ బకాయిలను చెల్లించి, రిటైర్డ్ ఉద్యోగులకు వేతన సవరణ అమలు చేయాలి. కొత్త బస్సుల కొనుగోలు ద్వారా ఆర్టీసిని అభివృద్ధి పరిచి, అధునీకరించాలి.

2 సంస్థ అప్పులను ప్రభుత్వమే లేకోవర్ చేసి, రాయితీలకు, సంస్థ అభివృద్ధికి ప్రతియేటా బడ్జెట్లో 3% కేటాయించాలి.

4. విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి, ఆర్టీసికి ఇవ్వాలి. యాజమాన్యం వాడుకున్న సిసిఎస్, ఎస్ఆర్ఎస్ మరియు పిఎఫ్ నిధులను వెంటనే విడుదల చేస్తూ, సిసిఎస్లో ఎన్నికలు నిర్వహించి, ఆఫీసు సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలి.

5. మహాలక్ష్మి పథకంలో జీరో టికెట్ బదులు మహిళలకు స్మార్ట్ కార్డు ఇవ్వాలి. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి. ఈ స్కీమ్లో జరుగుతున్నసి & టి కేసులలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలి.

6 బ్రెడ్ విన్నర్ మరియు మెడికల్ ఇన్వాలిడేషన్ ఉద్యోగుల కుటుంబాలకు ఇచ్చే ఉద్యోగాలు రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. ప్రస్తుతం కన్సాలిడేటెడ్. కింద పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. ప్రభుత్వ జీవో ఎం.ఎస్. నెం.30, తేది 08072024 ప్రకారం వయోపరిమితిని 44 సంవత్సరాలకు పెంచాలి. ఈ సీమ్లో జూనియర్ అసిస్టెంట్, అటెండర్ వంటి పోస్టులను కూడా ఇవ్వాలి.

7. అన్ని కేటగిరీలలో ఖాళీలను భర్తీ చేసి అర్హులైనవారికి ప్రమోషన్లు ఇవ్వాలి.

8 ప్రతి కార్మికునికి 21 రోజుల హాజర్తో ఇన్సెంటిన్ ఇవ్వాలి. బల్బారీ బిల్డింగ్తో పాటు మిగిలిన వర్షాప్లను బలోపేతం చేయాలి. ప్రొడక్షన్ యూనిట్లలో 2013 నుండి రావలసిన మ్యాన్ అవర్ రేటు అమలు చేయాలి.

9. తార్నాక హాస్పిటల్లో అన్ని విభాగాలలో సిబ్బందిని రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. రోగులు మరియు వారి వెంట వస్తున్న అటెండెంట్లకు భోజన మరియు వసతి సౌకర్యం కల్పించాలి.

10. ఆర్టీసి ఉద్యోగులకు తార్నాక హాస్పిటల్లో మెరుగైన వైద్య సౌకర్యం కల్పిస్తూ, ఉద్యోగి ఫ్యామిలీతో పాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్లో వారి తల్లి తండ్రులకు కూడా వైద్య సౌకర్యం కల్పించాలి.

11. సంస్థలో రిటైరైన ఉద్యోగులకు సరిపడా మందులు సరఫరా చేయాలి. వైద్య పరీక్షలకయ్యే ఖర్చు యాజమాన్యమే భరించాలి.

12. రిటైరైన ఉద్యోగులకు రావలసిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలి. రిటైర్ కాబోతున్న ఉద్యోగులకు అదేరోజు అన్ని సెటిల్మెంట్ మొత్తాలను చెల్లించాలి.

13. అకౌంట్స్ విభాగంలో సెంట్రలైజేషన్ విధానం రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలి.

14. అవుట్సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న రిటైర్డ్ అధికారులు మరియు సూపర్వైజర్లను తీసివేసి వారి స్థానంలో ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి. అవుట్సోర్సింగ్ ద్వారా కన్సల్టెన్సీల పేరు మీద జరుగుతున్న ఆర్థిక దుబారాను అరికట్టాలి.

15 అన్ని యూనిట్లలో మహిళలతో పాటు పురుషులకు కూడా అన్ని వసతులతో పాటు త్రాగునీరు, వాహనాల పార్కింగ్కు సరిపడ షెడ్స్ నిర్మించాలి.

16. పాత రెగ్యులేషన్స్ సమూలంగా మార్చి డ్రైవర్ కండక్టర్ మరియు మెయిన్టెనెన్స్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి.

17. అక్రమ సస్పెన్షన్, రిమూవల్ అయినవారిని మరియు అప్పీల్ రిజెక్ట్ అయినవారిని విధులలోకి తీసుకోవాలి.

18. జూనియర్ అసిస్టెంట్ టెస్ట్ పాస్ అయి ఉన్నవారికి పోస్టింగ్ ఇవ్వాలి. మిగిలిన ఖాళీలకు డిపార్టుమెంట్ టెస్టు నిర్వహించి భర్తీ చేయాలి.

19. 2019వ సంవత్సరం సమ్మెకాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తి వేయాలి.

20. అద్దె బస్సు డ్రైవర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఇఎస్ఐ ఆస్పత్రులలో వైద్య సౌకర్యం కల్పించాలి. పిఎఫ్ కాంట్రిబ్యూషన్ రికవరీ చేయాలి.

21. ఎంటిడబ్ల్యు యాక్ట్ ప్రకారం 8 గంటల పనిదినాలు (సిటీ సర్వీసులలో 7 గంటలు) అమలు చేసి మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటల లోపు డ్యూటీలు పూర్తయ్యేలా డ్యూటీలు ఇవ్వాలి. ప్రతి కార్మికునికి నెలకు 3 రోజులు సెలవులు మంజూరు చేయాలి.

# మంత్ర నగరికి మహారాజు.. జానపద బ్రహ్మ బి. విఠలాచార్య



> సినిమాను అచ్చంగా వినోదమయం చేసిన దర్శకాచార్యుడు. నిరంతర శ్రామికుడు. నిత్యాన్వేషి. జానపదాలపై ఆయనది గుత్తాధిపత్యం. మాయా ఛాయగ్రహణంతో ప్రేక్షకులను కొత్త బంగారులోకాల్లో విహరింప చేసిన ఘనుడు.ఆయన మంత్ర నగరికి మహారాజు. వెండితెరపై ఆయనది ఓ ప్రత్యేక ముద్ర. ఆయన జానపద బ్రహ్మ. మాయా సినీ ప్రపంచంలో ఆయన ఒకే ఒక్కడు. ఆయనే ఉడిపి విఠలాచార్య. టక్కు-టమార-గజకర్ణ-గోకర్ణ-ఇంద్రజాల-మహేంద్రజాల విద్యలను సగటు తెలుగు ప్రేక్షకుడికి పరిచయం చేసింది విఠలాచార్యే. మంత్ర తంత్రాలతో రెండున్నర గంటల పాటు హాయిగొలిపే వినోదాన్ని అందించారు. తర్క వితర్కాలతో పని వుండదు. సినిమా వినోదం కోసమేనని ప్రగాఢంగా నమ్మిన వ్యక్తి. అందుకే ఆయన సినిమాలన్నీ జనరంజకాలయ్యాయి. జనవరి 28 ఆయన జయంతి..ఆ సినీ మాయ మాంత్రికుడి గురించి ఈ తరానికి పెద్దగా తెలియకపోవచ్చు నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయన గొప్పదనం గురించి నాలుగు మాటలు చెప్పకుందాం.

'జానపద బ్రహ్మ' అని పేరు పొందిన తెలుగు సినిమా దర్శకులు, నిర్మాత విఠలాచార్య. తెలుగు, తమిళ, కన్నడ భాషలలో 70 చిత్రాలను రూపొందించిన ఈయన 1920 జనవరి 28 న కర్ణాటకలో ఉడిపిలో జన్మించారు. కొంతకాలం సర్కస్ కంపెనీలో జంతువుల ఆలనా పాలనా చూశారు.ఆయన ఎన్నో జానపద చిత్రాలకు అద్భుతమైన దర్శకత్వం వహించారు. అప్పటి పరిమితమైన సాంకేతిక పరిజ్ఞానముతో ఆయన చూపించిన ప్రతిభ అసామాన్యమైనది. చాలా కొద్ది ఖర్చుతో ఆయన కనులకింపైన జానపద కళా ఖండాలను రూపొందించారు. 1942 లో చిత్రరంగ ప్రవేశము చేసిన ఈయన నిర్మాతగా డి .శంకర్ సింగ్ తో కలిసి దాదాపు 18 చిత్రాలను తమ మహాత్మా పిక్చర్స్ పతాకముపై నిర్మించారు. వీటిలో సాంఘిక చిత్రాలే అధికము.

జనాన్ని విశేషంగా అలరించిన జానపద చిత్రాలు..

తెలుగు చిత్రసీమలో ఎన్నెన్నో జానపద చిత్రాలు జనాన్ని విశేషంగా అలరించాయి. వాటిలో జానపద బ్రహ్మ బి. విఠలాచార్య. తెరకెక్కించిన చిత్రాలు ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించాయి. కన్నడ నాట పుట్టి, తమిళనాట అడుగుపెట్టి తెలుగువారిని విశేషంగా అలరించే చిత్రాలు రూపొందించారు విఠలాచార్య. చిత్రవిచిత్రమైన చిత్రాలు రూపొందించి ఆకట్టుకున్న విఠలాచార్య జీవితంలోకి తొంగి చూస్తే, అదీ అలాగే అనిపిస్తుంది. ఉడిపి తాలూకాలోని ఉడయవరలో జన్మించిన విఠలాచార్య చదివింది కేవలం మూడవ తరగతి. చిన్నతనం నుంచీ నాటకాలంటే ఇష్టంతో తొమ్మిదో ఏట ఇంట్లోంచి పారిపోయి, పలు పాట్లు పడ్డారు. చివరకు ఉడిపి బ్రాహ్మణ హోటల్ ను నిర్వహించసాగారు. క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొన్నారు. మిత్రులతో కలసి సినిమా కంపెనీ పెట్టి మైసూరు కేంద్రంగా కన్నడ చిత్రాలు నిర్మించారు. తెలుగులోనూ సినిమాలు తీయాలని మదరాసు చేరారు విఠలాచార్య. తెలుగులో ఆయన తెరకెక్కించిన తొలి చిత్రం 'వద్దంటే పెళ్ళి'. ఆపై మరికొన్ని సినిమాలు రూపొందించినా అంతగా అలరించలేకపోయాయి. "శ్రీ కనకదుర్గ పూజా మహిమ, వరలక్ష్మీ వ్రతం" వంటి చిత్రాలలో భక్తిరసం కురిపించారు. ఆయనకు విశేషమైన గుర్తింపు తెచ్చిన చిత్రం యన్టీఆర్ తో తొలిసారి తెరకెక్కించిన 'బందిపోటు' . ఈ సినిమా తరువాత జానపదాల్లో విఠలాచార్య మార్కు కనిపించసాగింది.

యన్టీఆర్‌విఠలాచార్య కాంబినేషన్ కు క్రేజ్..

'బందిపోటు' ఘనవిజయంతో యన్టీఆర్‌విఠలాచార్య కాంబినేషన్ కు క్రేజ్ ఏర్పడింది. వరుసగా యన్టీఆర్ తో విఠలాచార్య తెరకెక్కించిన చిత్రాలు జనాన్ని విశేషంగా అలరించసాగాయి. "అగ్గిపిడుగు, మంగమ్మ శపథం, అగ్గి బరాటా, పిడుగురాముడు, చిక్కడుదొరకడు, గండికోట రహస్యం, కదలడు వదలడు, ఆలీబాబా 40 దొంగలు, లక్ష్మీ కటాక్షం, విజయం మనదే, రాజకోట రహస్యం, పల్లెటూరి చిన్నోడు" చిత్రాలు యన్టీఆర్ విఠలాచార్య కాంబోలో వెలుగు చూశాయి. వీటిలో 'పల్లెటూరి చిన్నోడు' హిందీ చిత్రం 'గోపి' ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమా మినహాయిస్తే, అన్ని చిత్రాలూ బాక్సాఫీస్ ను షేక్ చేశాయి. రిపీట్ రన్స్ లోనూ యన్టీఆర్ తో విఠలాచార్య రూపొందించిన జానపదాలన్నీ వసూళ్ళ వర్షం కురిపించాయి. ఈ చిత్రాలలో యన్టీఆర్ తో విఠలాచార్య వేయించిన మారువేషాలు కూడా జనాన్ని భలేగా మురిపించాయి. యన్టీఆర్ సినిమాలతోనే విఠలాచార్య జనం మదిలో 'జానపద బ్రహ్మ'గా నిలిచారని చెప్పవచ్చు.

యన్టీఆర్ తరువాత కాంతారావుతోనూ చిత్రాలు రూపొందించి విజయాలు సాధించారు విఠలాచార్య. కాంతారావును 'కత్తి కాంతారావు'గా నిలిపింది విఠలాచార్య చిత్రాలే! కాంతారావుతో విఠలాచార్య రూపొందించిన "గురువును మించిన శిష్యుడు, జ్వాలాద్వీప రహస్యం, ఇద్దరు మొనగాళ్ళు, అగ్గిదొర, భలే మొనగాడు" వంటి చిత్రాలు అలరించాయి. 'ఇద్దరు మొనగాళ్ళు' లో కృష్ణ కూడా ఓ హీరోగా నటించారు. ఈ సినిమా కృష్ణకు కూడా మంచి పేరు సంపాదించి పెట్టింది. కృష్ణ కెరీర్ లో విఠలాచార్య దర్శకత్వంలో నటించిన ఏకైక చిత్రం ఇద్దరు మొనగాళ్ళు.

విఠలాచార్య అంటే జానపదాలే. అయితే మారేకాలంతో పాటు తానూ మారాలని సాంఘికాలను రూపొందించారు విఠలాచార్య. ఏయన్నార్ తో 'బీదలపాట్లు' తీయగా పరాజయం పాలయింది. తనకు అచ్చివచ్చిన యన్టీఆర్ తోనూ 'పల్లెటూరి చిన్నోడు' తీస్తే ఆకట్టుకోలేక పోయింది. రామకృష్ణ, జయసుధతో 'కోటలోపాగ' జానపదం తీసినా, అంతగా అలరించలేదు.

పరాజయాలు పలకరిస్తూ ఉండడంతో విఠలాచార్య మళ్ళీ తనను తాను నిరూపించుకోవాలని తపించారు. ఆ సమయంలో ఆయన రంగుల్లో తెరకెక్కించిన 'జగన్మోహిని' చిత్రం అనూహ్య విజయం సాధించింది. జయమాలినితో రూపొందించిన ఈ సినిమా వసూళ్ళ వర్షం కురిపించింది. ఈ సినిమా తరువాత వరుసగా జయమాలినితో "గంధర్వకన్య, నవమోహిని, మదనమంజరి" వంటి చిత్రాలు రూపొందించారు విఠలాచార్య. 'వీర బేతాళ' అనే త్రీడీ కూడా తెరకెక్కించారు. మోహన్ బాబుతో 'వీరప్రతాప్' రూపొందించారు. ఆ తరువాత కూడా కొన్ని సినిమాలతో సాగారు ఆచార్య. అయితే ఆయన చివరి సూపర్ హిట్ 'జగన్మోహిని' అనే చెప్పాలి. తనయుడు బి.వి.శ్రీనివాస్ ను కూడా దర్శకునిగా నిలపాలని తపించారు. యన్టీఆర్ హీరోగా అతని దర్శకత్వంలో "నిన్నే పెళ్ళాడతా, అగ్గివీరుడు" నిర్మించారు. అయితే, అవి అంతగా ఆకట్టుకోలేకపోయాయి. విఠలాచార్య చివరి చిత్రంగా 'కరుణించిన కనకదుర్గ' వెలుగు చూసింది. ఏది ఏమైనా తెలుగులో విఠలాచార్య తన జానపదాలతో ఎంతగానో మురిపించారు. జానపద బ్రహ్మగా జనం మదిలో నిలిచారు.

ఆయన జనం కోరే సినిమాలే తీశాడు..

వినోదం కోసమే సినిమా పుట్టింది. పుట్టాక కాసింత విజ్ఞానాన్ని జోడించుకుంది. అప్పుడప్పుడు సందేశాలనూ ఇచ్చింది. కొండొకచో సామాజిక బాధ్యతనూ తీసుకుంది. ఇన్ని డైమన్షన్‌లున్నా. సినిమా అంటే వినోదమే. ఇంకో నిర్వచనాన్ని ఇవ్వడం కుదరదు. అలాగని సినిమాల్లో కళ లేదని కాదు. కాకపోతే అది వ్యాపారానికి పనికివచ్చే కళ. లక్షలు కుమ్మరించి తీస్తున్నారు కాబట్టి సినిమా కళలో వ్యాపారానికి సరిపోయే లక్షణాలుండాలి. ఈ సూత్రాన్ని విఠలాచార్య బాగా వంటపట్టించుకున్నాడు. సినిమాలు తీసేదే జనం కోసమని చెప్పుకునే ఆయన జనం కోరే సినిమాలే తీశాడు. కనుమూసే వరకు ఈ సిద్ధాంతానికే కట్టుబడి వున్నాడు. ఇది ఆయనకు జీవితం నేర్పిన పాఠం. విఠలాచార్య సినిమాలేం కళాత్మకమైనవి కావు.. సందేశాత్మకాలు అంతకన్నా కావు. కలకాలం నిలిచిపోయే దృశ్యకావ్యాలు అసలే కావు.. కానీ రెండున్నర గంటలపాటు నమ్మకంగా ఆనందపరుస్తాయి. ప్రేక్షకులు మురిసిపోయేటట్టు చేస్తాయి. మంత్రనగరిలో షికారు కొట్టిస్తాయి.సాంకేతిక పరిజ్ఞానాలు .గ్రాఫిక్స్ హంగులు. ఇవేమీ లేని కాలంలోనే సంభ్రమాశ్చర్యాలు కలిగించే చిత్రాలు తీశాడు విఠలాచార్య. అత్యాధునికమైన కెమెరాలు. బ్లూమాట్ విన్యాసాలు. కంప్యూటర్లు. మాయా టెక్నాలజీలు. మల్టీ మీడియాలు. ఇన్నున్నా.. ఇప్పుడాయన సినిమాలు తీయడం అసాధ్యం..తీసినా ప్రేక్షకులను మెప్పించడం అనితర సాధ్యం. మళ్లీ తీసిన జగన్మోహిని కంటే ఉత్తమమైన ఉదాహరణ అవసరం లేదు. విఠలాచార్య సినిమాలేమిటి..? హంబక్. ఓ కథుండదు. పాదుండదు అనుకునే వాళ్లు చాలా మందే వుంటారు. ఆయన మొహం మీద అన్నవాళ్లూ వున్నారు. వాళ్లను చూసి చిద్విలాసంగా నవ్వుకున్నాడే కానీ ఏనాడూ మండిపడలేదు. ఆ మాటకొస్తే కళకు నిర్వచనమంటూ వుందా? ఏం పాటలు. డాన్సులు. మంత్రాలు. తంత్రాలు. యుద్ధాలు ఇవి కళలు కావా ఏమిటీ? సినిమా అంటేనే అన్‌నాచురల్ థింగ్. బయట మనమెప్పుడైనా డ్యూయెట్లు పాడుకుంటామా? పాడుకోము కదా! అంచేత జనాలు కోరుకునే సకల కళలు నా సినిమాల్లో వుంటాయి అంటూ వినయంగా జవాబిచ్చేవాడు విఠలాచార్య. 1999, మే 28 న 80 యేళ్ల వయసులో మద్రాసులోని తన స్వగృహములో విఠలాచార్య కన్నుమూశారు.

## అర్హులందరికీ రైతు భరోసా జమ చేస్తాం

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**మొదటిరోజు 15,414 కొత్త రేషన్ కార్డులు జారీ**

రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రోజు 15,414 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల చెప్పారు. "కొత్త కార్డుల్లో 51,912 మందికి ఫిబ్రవరి నుంచి రేషన్ పంపిణీ చేస్తాం. తొలి రోజు మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. పాత రేషన్ కార్డుల్లో అదనంగా 1.03 లక్షల మంది పేర్లు చేర్చారు. 501 గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభమైంది. మొదటి రోజు 20,336 మంది భూమిలేని కూలీలకు నిధులు విడుదలయ్యాయి" అని తెలిపారు.

## రేషన్ ఇచ్చేది కేంద్రమైతే.. రాష్ట్ర ప్రభుత్వం ఫొటో ఎందుకు?

**- కేంద్ర మంత్రి బండి సంజయ్**

(మొదటి పేజీ తరువాయి)

ఎలా పెడతారని ప్రశ్నించారు. రేషన్ ఇచ్చేది కేంద్రమైతే రాష్ట్ర ప్రభుత్వం ఫొటో ఎందుకు పెడుతున్నారన్నారు. పేదల ఇళ్ల కోసం కాకుండా పేర్ల కోసం కాంగ్రెస్ నేతలు పాకులాడుతున్నారని విమర్శించారు. ఇస్తామన్న ఆరు గ్యారంటీలు ఇంకా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. "రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి సహకరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లను మార్చేస్తోంది. మాకు ఎలాంటి భేషజాలు లేవు.. కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి. పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికి ఇస్తాం. గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తాం? భాజపా కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఎలా ఇస్తాం. తెలంగాణ సెంటిమెంట్‌తో లాభపడింది ఎవరో ప్రజలకు తెలుసు" అని బండి సంజయ్ అన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో కీలక మార్పులు చేయాలి



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తోన్న మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు చేయాల్సి ఉందని విద్యా కమిషన్ అభిప్రాయపడింది. ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వెలుగు చూసిన ఫుడ్ పాయిజన్ ఘటనలను దృష్టిలో ఉంచుకుని.. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలను విద్యా కమిషన్ సందర్శించింది. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన.. తదితర అంశాలను కమిషన్ పరిశీలించి ఓ నివేదికను రూపొందించింది. సీఎస్ శాంతికుమారికి కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు నివేదిక అందించారు. నివేదికలో ప్రధానంగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూలో చేయాల్సిన మార్పులపై నివేదికలో పలు సూచనలు చేసింది. "వారం వారం బిల్లులను చెల్లించాలి. ఇంటర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలి. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు అవసరమైన కాస్మోటిక్స్, ఇతరత్రా సామగ్రిని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి. ఇలా సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ విధానం వల్ల విద్యార్థులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించవచ్చు" అని నివేదికలో కమిషన్ పేర్కొంది.

## యూనివర్సిటీలు స్వతంత్రంగా ఉండాలి

**విశ్వంభర, హైదరాబాద్:** వీసీల నియామకంలో యూజీసీ గైడ్‌లైన్స్‌పై తెలంగాణ ఉన్నత విద్యామండలి స్పందించింది. గైడ్‌లైన్స్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. వీసీలుగా బ్యూరోక్రాట్స్‌ను నియమించాలనుకోవడం సరికాదన్నారు. యూజీసీ గైడ్‌లైన్స్.. ప్రైవేటైజేషన్‌ను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు.

"యూజీసీ గైడ్‌లైన్స్ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర యూనివర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలున్నాయి. వర్సిటీలు స్వతంత్రంగా ఉండాలి. ఈ అంశంపై మేం ఒక కమిటీ వేసుకున్నాం. కమిటీ ఇచ్చే రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తాం. వర్సిటీల్లో ఖాళీల భర్తీపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం" అని బాలకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్రాల పరిధిలోని విశ్వవిద్యాలయాల మార్గదర్శకాల్లో మార్పులు చేస్తామంటూ యూజీసీ రాష్ట్రాలకు ప్రతిపాదనలు పంపిన సంగతి తెలిసిందే. వీటి ప్రకారం వీసీలను నియమించే అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి దఖలు పడతాయి.

## నేడే రైతు మహాధర్నా

(మొదటి పేజీ తరువాయి)

**కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలు..**

అయితే కాంగ్రెస్ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయం తిరిగి కుదేలయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయని బీఆర్ ఎస్ నేతలు ఆగ్రహం చేస్తున్నారు. రుణమాఫీ అమలులో, రైతుభరో సా డబ్బుల్లోనూ ప్రభుత్వ విధానాలతో రైతన్నకు మొండిచెయ్యి చూపుతున్నదని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ కోసం నేటికీ ఉమ్మడి జిల్లాలో రెండు లక్షల మందికి పైగా రైతులు ఎదురుచూస్తూనే ఉన్నారన్నారు. ఇక రైతుభరోసా ద్వారా ఉమ్మడి జిల్లాలో 25 లక్షల మంది రైతులకు ఒక్క సీజన్‌లోనే ఎకరాకు రూ.7500 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తే సుమారు రూ.1950 కోట్ల లబ్ధి రైతులకు జరుగాల్సి ఉంది. కానీ దాన్ని ఆరు వేలకు కుదించడం వల్ల ఆ లబ్ధి రూ.1,300 కోట్లు కూడా దాటేలా లేదు. గత యాసంగిలో ఎకరం మీద రూ.2,500 కోత, వానకాలంలో మొత్తంగా రూ.7,500కు ఎసరు, ప్రస్తుత సీజన్‌లో సైతం ఎకరాకు రూ.1500 కోత పెట్టడం వల్ల మొత్తంగా 11,500 ఒక్కో ఎకరంపైన రైతు పెట్టుబడి సాయాన్ని కోల్పోతున్నాడన్నారు. మొత్తంగా చూస్తే సుమారు 3వేల కోట్ల రూ పాయల రైతు భరోసాకు కాంగ్రెస్ సర్కార్ ఎసరు పెట్టిందని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై రైతులు తీవ్రంగా మండిపడుతున్నారని, స్వచ్ఛందంగా అనేక ప్రాంతాల్లో రైతులు వివిధ సందర్భాల్లో రోడ్లెక్కారని, పంటల కొనుగోళ్లపై, బోనస్ డబ్బుల ఎగవేతపై, రైతుభరోసా ఎగనామంపై, పలుమార్లు కరెంటు కోతలపై, ఎరువుల కొరతలపై ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నాలు చేశారని, ఇదే సమయంలో ప్రభుత్వ తోడ్పాటు కొరవడడంతో రైతులు సాగుమడిలో చతికిలపడుతూ ఆత్మైస్థైర్యం కోల్పోతున్న సందర్భాలు నెలకొంటున్నాయని దీంతో కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, .ఇట్లాంటి తిరోగమన పరిస్థితుల్లో రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగుతున్నరని బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

# తెలంగాణ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్..



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, రెండు పీఆర్సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ. 2,700 కోట్ల చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే ఫిబ్రవరి 9వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీస్ ఇచ్చాయి ఆర్టీసీ కార్మిక సంఘాలు. 21 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇచ్చారు కార్మికులు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయకపోవడంపై ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షల ఎత్తివేయాలని డిమాండ్ చేశారు కార్మికులు. 2021 నుంచి వేతన సవరణ హామీలు నెరవేర్చాలని కోరారు. తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అదే కనుక జరిగితే.. వేలాది మంది ఆర్టీసీ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రతిపాదనను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికసంఘాల నేతలు. అద్దె బస్సుల్లో ప్రైవేట్ ఉద్యోగులను నియమించడం తగదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. ఆర్టీసీలోని అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని యాజమాన్యాన్ని కోరాయి కార్మికసంఘాలు. ఎలక్ట్రిక్ బస్సులను సూపర్ లగ్జరీ, డీలక్స్, సెమీ డీలక్స్, ఎక్స్ ప్రెస్ కేటగిరీల్లో తిప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు." మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వం అమలు చేయాలి. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయి. వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించడం లేదు. యూనియన్లు రద్దు చేసి, కార్మికులకు పని గంటలు పెంచారు." అని జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. గతంలో సమ్మె సందర్భంగా తలెత్తిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు పోలీసులు

## అన్నివర్గాల కోసం పనిచేసే వ్యక్తి మందకృష్ణ మాదిగ

**- వైశ్య వికాస వేదిక ఛైర్మన్ డా.కాచం సత్యనారాయణ**




**విశ్వంభర, హైదరాబాద్:** ఎస్సి వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న ఎమ్మార్పిఎస్ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి బ్రాహ్మణ, ఆర్య వైశ్య మిత్రమండలి ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి,వైశ్య వికాస వేదిక,కురుమ రిజర్వేషన్ ల పోరాట సమితి తమ మద్దతు ను ప్రకటించాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బ్రాహ్మణ, ఆర్య వైశ్య మిత్రమండలి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగ హక్కుల పోరాట సమితి ( ఎమ్మార్పిఎస్ ) జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మంద కృష్ణ మాదిగ కు వైశ్య వికాస వేదిక అధ్యక్షులు కాచం సత్యనారాయణ,ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి జాతీయ అధ్యక్షులు ప్రేమ్ గాంధీ ,బ్రాహ్మణ, కురుమ సంఘాల నాయకులు వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారికి డప్పు బహుకరించి ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి మద్దతూ ప్రకటించారు.

ఈ సందర్భంగా వైశ్య వికాస వేదిక, అధ్యక్షులు కాచం సత్యనారాయణ మాట్లాడుతూ భారత ప్రభుత్వం జనవరి 26న పద్మా అవార్డులను ప్రకటించిన దాంట్లో పద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణమాదిగ కు తెలంగాణ సమాజం, తెలంగాణ ఉద్యమకారుల తరుపున వైశ్య వికాస వేదిక పక్షాన అభినందనలు తెలుపుతున్నమన్నారు. ఒక సామాజికవేత్త సామాజిక విప్లవకారుడు, ఒక మంచి మనిషి యావత్ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా భారత దేశంలో ఒక ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ అని తెలిపారు. 1994 నుండి గత ముప్పై ఏండ్లుగా ఎన్నో అవమానలతో, తన సామజిక వర్గానికి న్యాయం కోసం ఎక్కని గుట్ట లేదు, మొక్కని కొండ, తొక్కని గడప లేదని పేర్కొన్నారు.ఎస్సి వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు, వేల గొంతుల పేరుతో ఎమ్మార్పిఎస్ న్యాయమైన పోరాటానికి వైశ్య వికాస వేదిక తరపున పూర్తి స్థాయిలో మద్దతూ తెలుపుతున్నమన్నారు.అన్ని వర్గాల కోసం పని చేసిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ అని చెప్పారు. అగ్రవర్ణాలు అని చెప్పుకునే సమాజంలో రెడ్డి, బ్రాహ్మణ, వైశ్యూలపై దాడులు జరిగినపుడు తన జాతికి అతీతంగా పని చేసిన వ్యక్తి గా మంద కృష్ణ మాదిగ అని చెప్ప వచ్చు అన్నారు. కోమాటోళ్ళు సామాజిక స్మగ్లర్లు అని చెప్పి మేధావి కంచె ఐలయ్య పుస్తకం రాసి బట్ట కాల్చి మీద వేసిన నేపథ్యంలో, ప్రప్రథమంగా మాకు నైతికం గా మద్దతూ తెలిపినటువంటి మహోన్నత మైన వ్యక్తి మంద కృష్ణ అని పేర్కొన్నారు. ఆరోజు మాకు నైతికంగా పార్టీ లకు అతీతంగా మద్దతు ఇచ్చిన ఏకైక వ్యక్తి మందకృష్ణ అని అందుకే ఈరోజు ఆయనకు వైశ్య వికాస వేదిక తరపున బారాబర్ మద్దత్తు తెలుపుతామణి గంటపథం గా చెప్పడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఎస్సి వర్గీకరణ న్యాయమైన కోరిక కాబట్టి ఈ న్యాయమైన కోరికకు అందరు పార్టీ లకు అతీతంగా, కులాలకు అతీతంగా, సమాజం మొత్తం కూడా పూర్తి స్థాయిలో వారి వెంట ఉండాలన్నారు. ఎస్సి వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న చేపట్టబోయే కార్యక్రమానికి మద్దతుగా ఫిబ్రవరి 2 న దిల్సుఖ్ నగర్ రాజీవ్ చౌక్ నుండి ఎల్బి నగర్ అంబేద్కర్ విగ్రహం వరకు 500 డప్పులతో జిహెచ్ఎంసి లోని 23 నియోజకవర్గ పరిధిలో ఎక్కడ జరగనటువంటి ఒక పెద్ద సంగీభావ ర్యాలీని చేపడుతామణి , తెలంగాణ ఉద్యమం కోసం పనిచేసిన చరిత్రక నేపథ్యం ఉన్న, ఎల్బి నగర్ గడ్డ నుండి మళ్ళీ ఒక పెద్ద ఉద్యమాన్ని తీసుకోని మీ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశలో మేము కీలకంగా పనిచేసేందుకు ముందుంటామని కాచం సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ సమావేశం లో వైశ్య వికాస వేదిక నాయకులు నంగునూరి రమేష్,సభ్యులు రమేష్,ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి నాయకులు రాజ్యలక్ష్మి మహిళా సభ్యులు, రెడ్డి జాగృతి నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కప్పర ప్రసాద్, మరియు,బ్రాహ్మణ, కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తిరుపతన్నకు బెయిల్

- బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు
- 10 నెలలుగా పిటిషనర్ జైలులో ఉన్నారు
- ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేశారు
- ఇంకా జైలులో ఉండాల్సిన అవసరం కనిపించడం లేదు
- ట్రయల్‌కు తిరుపతన్న పూర్తిగా సహకరించాలి
- సుప్రీం కోర్టు వ్యాఖ్యలు



**ఢిల్లీ:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అదనపు ఎస్పీ తిరుపతన్నకు సుప్రీంకోర్టుబెయిల్ మంజూరు చేసింది. 10 నెలలుగా పిటిషనర్ జైలులో ఉన్నారని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేశారన్నారు. ఇంకా జైలులో ఉండాల్సిన అవసరం కనిపించడం లేదని పేర్కొంది."ట్రయల్‌కు తిరుపతన్న పూర్తిగా సహకరించాలి, జాప్యం చేయడానికి ప్రయత్నించవద్దు. సాక్షులను ప్రభావితం చేసినా, కేసులో ఆధారాలు చెరిపేయడానికి ప్రయత్నించినా రాష్ట్ర ప్రభుత్వం బెయిల్ రద్దుకు కోర్టును ఆశ్రయించవచ్చు. పాస్‌పోర్టు రద్దు సహా ఇతర బెయిల్ షరతులు అన్నింటినీ ట్రయల్ కోర్టు ఇస్తుంది" అని సుప్రీంకోర్టు తెలిపింది. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది లూథ్రా వాదనలు వినిపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో తిరుపతన్నే ప్రధాన నిందితుడని ఆయన తెలిపారు. దీనిలో ఆయన పాత్రపై దర్యాప్తునకు మరో 4 నెలల సమయం పడుతుందన్నారు. కొంత మంది కీలక సాక్షులను ఇంకా విచారించాల్సి ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో తిరుపతన్నకు బెయిల్ ఇవ్వొద్దన్నారు. రాజకీయ నేతల ఆదేశాలతో హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఆయన ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఆధారాలు చెరిపేయడంలో కూడా కీలకంగా ఉన్నారన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఆధారాలన్నీ ధ్వంసం చేశారని వివరించారు. తిరుపతన్న పాస్‌పోర్టును వెంటనే సరెండర్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. కేసులో కీలకమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే విదేశాలకు పారిపోయారని లూథ్రా తెలిపారు.

## ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం..

**శిథిలాల కింద చిక్కుకున్న పలువురు!**

**ఢిల్లీ:** దేశ రాజధాని నగరం ఢిల్లీలోని బురారీ ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. కొత్తగా నిర్మాణం చేపట్టిన నాలుగంతస్తుల భవనం కుప్పకూలింది. శిథిలాల కింద పలువురు చిక్కుకోవడంతో వారిని కాపాడేందుకు ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. 10 మందిని సురక్షితంగా బయటకు తీయగా.. ఇంకా 12 నుంచి 15 మంది శిథిలాల కింద చిక్కుకొని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బురారీ ప్రాంతంలోని కౌశిక్ ఎన్‌క్లేవ్ భవనం ఈ సాయంత్రం 6.30గంటల సమయంలో కుప్పకూలింది. దాదాపు 200 చదరపు గజాల విస్తీర్ణంలోని ఈ భవంతి ప్రమాదవశాత్తు కూలడంతో పలువురు చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్ సహా ఇతర విభాగాల సిబ్బంది అక్కడికి చేరుకొని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.



## స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ స్థలాలు, పార్కుల్లో 'హైడ్రా' బోర్డులు

**విశ్వంభర, హైదరాబాద్:** అక్రమార్కుల నుంచి ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ స్థలాలు, పార్కుల ప్రదేశాల్లో 'హైడ్రా' బోర్డులు ఏర్పాటు చేయాలని కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. 2024 జులై తర్వాత అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఆర్ఎస్‌సీ శాటిలైట్ ఇమేజీలతో పాటు గ్రామాలకు చెందిన మ్యాప్‌లను పరిశీలించి ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని రంగనాథ్ చెప్పారు.

అమీన్‌పూర్ చెరువు, దుర్గం చెరువు, మన్సూరాబాద్ పెద్ద చెరువు, మాసబ్ చెరువులను తక్షణమే పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా ఔటర్ వరకు ఉన్న చుట్టుపక్కల ప్రాంతాల నుంచి 78 ఫిర్యాదులు వచ్చాయని రంగనాథ్ తెలిపారు. స్థానిక అధికారుల నుంచి పూర్తి వివరాలు సేకరించి ఫిర్యాదుదారుల సమక్షంలోనే విచారణ చేయాలని ఆదేశించారు. నాలుగు వారాల్లో సమస్య పరిష్కారం కాకపోతే తానే స్వయంగా వచ్చి పరిస్థితిని సమీక్షిస్తానని రంగనాథ్ భరోసా కల్పించారు. కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

## 'ప్రజలే ఫస్ట్'..

- ప్రజల అభిప్రాయాలు,అంచనాల మేరకు పనిచేయాలి
- వివిధ రూపాల్లో లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష



**విశ్వంభర, అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలులో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఐవీఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు. పింఛన్ల పంపిణీ, దీపం పథకం అమలు, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఇసుక సరఫరా వంటి పథకాలు, పాలసీలపై వివిధ రూపాల్లో సమాచారం సేకరించారు. గ్రామస్థాయి వరకు సిబ్బంది, ఉద్యోగులు, అధికారులపై వచ్చిన ఫీడ్ బ్యాక్ పైనా అధికారుల నివేదిక తీసుకున్నారు.'ప్రజలే ఫస్ట్' అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. 7 శాఖల్లో పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై సేకరించిన సర్వే ఫలితాలపై అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చంద్రబాబు తెలిపారు.

## అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఉద్రిక్తత

**వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి**

**వ్యవసాయ మార్కెట్ కార్యాలయంపై రైతుల దాడి**

**విశ్వంభర, అచ్చంపేట:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చం పేట వ్యవసాయ మార్కెట్ లో సోమవారం మధ్యాహ్నం ఉద్రిక్తత చోటుచేసుకుంది. వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మార్కెట్‌లో రైతులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంపై రైతులు దాడి చేశారు. మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ భర్త, కార్యదర్శిపై అన్నదాతలు దాడి చేశారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వ్యవసాయ మార్కెట్‌కు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. రైతులను బయటికి పంపించి కార్యాలయానికి తాళం వేశారు.

## టీబీజీకేఎస్‌కు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూనియన్ నాయకులకు ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ మార్గనిర్దేశకత్వంలో 23 ఏండ్లుగా కార్మికుల పక్షాన నిబద్ధత, చిత్తశుద్ధితో యూనియన్ పోరాడుతున్నదని సోమవారం ఎక్స్ వేదికగా కొనియాడారు.దేశానికి వెలుగులు పంచే సింగరేణి పరిరక్షణే లక్ష్యంగా బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా పోరాడుతున్నదని చెప్పారు. తెలంగాణ ప్రాంత గోదావరిలోయలోని బొగ్గు గనులన్నింటినీ సింగరేణికి కేటాయించేలా కేంద్రంపై రాష్ట్రప్రభుత్వం ఒత్తిడితేవాలని డిమాండ్ చేశారు.



## రైతుల అకౌంట్లోకి నగదు జమ



**విశ్వంభర, షాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు ప్రారంభోత్సవాల్లో భాగంగా చేపట్టిన 606 గ్రామాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో ఈ పథకాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. దీనిలో బాగంగా ఎర్రవల్లి గ్రామరైతుల అకౌంట్లోకి 64,45,000 రూపాయలను జమ చేసింది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన మాట కచ్చితంగా అమలు చేస్తుందని, మిగతా పథకాలు అమలు చేస్తుందని, సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి అన్నారు. ఎర్రవల్లి గ్రామ రైతుల అకౌంట్ లో డబ్బులు వేసినందుకు గాను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి వేణుగోపాల్, అమరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

## సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ క్రాసింగ్ పై అవగాహన

**ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**




**విశ్వంభర, సూర్యాపేట:** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ క్రాసింగ్ గురించి ఎన్.హెచ్.65 సమీపంలో ఈనాడు జంక్షన్ వద్ద వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ సిగ్నల్స్ జంపింగ్, స్టాఫ్ లైన్ క్లాసింగ్ వల్ల వాహనదారులు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున సిగ్నల్ జంపింగ్ అనేది లేకుండా సిగ్నల్ పాటిస్తూ స్టాప్ లైన్ క్రాసింగ్ కూడా చూసుకొని వెళ్లాలని వాహన చోదుకులకు ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది వాహన చోదుకులు ఉన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**విశ్వంభర, వికారాబాద్:** ఎస్పీ చేతుల మీదుగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కే నారాయణ రెడ్డి చేతుల మీదగా జిల్లా పాత్రికేయులు బేగారి రాజు సమక్షంలో ఏబీ న్యూస్ ఛానల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేస్తూ సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్న న్యూస్ ఛానల్ ప్రతి సంవత్సరం ప్రజల ఆదరణను పెంపొందించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకునేలా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యజ్ఞ యాగాలు సమాజ శాంతి కోసమే

**– మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా**



**విశ్వంభర, కడ్తాల్:** యజ్ఞ యాగాలు సమాజశాంతికి ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి లు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా, దాసర్లపల్లి గ్రామంలో శ్రీ వేద విజ్ఞాన ప్రచార పరిషత్(శ్రీమాతా క్షేత్రము) క్రీ.బ్ర. రేవల్లి జనార్ధన శర్మ వ్యవసాయ క్షేత్రం నందు, వారి కుమారుడు భక్తి టీవీ ఉపాసకులు, కోటి దీపోత్సవం పురోహితులు రేవల్లి రాజు శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 26,27,28 మూడు రోజులపాటు 108 యజ్ఞగుండములతో శ్రీ రుద్ర సహిత శత చండీ యాగము జరుగుతుంది. రెండో సోమవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దయాకర్ రావు, జయపాల్ యాదవ్ హాజరయ్యారు. వారికి డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైతే శత చండీయాగం, ఆరాధన జరుగునో సస్యశ్యామలంగా అలరాలుతూ దుర్భిక్షం కరువు కాటకాలు, కష్ట నష్టాలు దుక్క దరిదాపులోకి రావు. సకల మనసులో కోరికలు నెరవేరుతాయని అన్నారు. ఈ మహా క్రతువులో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ, ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చిరామ్, గోపాల్, దాసర్లపల్లి మాజీ ఎంపీటీసీ దేవేందర్, తదితరు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్స్ కి అండగా ఉంటా..

**రోడ్డు భద్రతా మాసోత్సవాలలో ఎమ్మెల్యే బీఎల్ఆర్**




**విశ్వంభర, మిర్యాలగూడ:** ఆదివారం సాయంత్రం ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్ నందు తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖ, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ తో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ కి రోడ్డు భద్రతా చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఒకే ఒక్క ప్రధాన రహదారి కావడం కమర్షియల్ కాంప్లెక్స్ లు, చిరు వ్యాపారులు, బస్సులు, ఆటోలు, ప్రజలు అందరు ఒకే రోడ్డుపై వెళ్లాల్సి వస్తుండడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా పెరిగిపోతోంది. దానిని నిర్మూలించడానికి మేము చేయాల్సిన కార్యక్రమాలు చేస్తున్నామని, అలాగే చిరు వ్యాపారులు, ముఖ్యంగా ఆటో డ్రైవర్స్ కూడా తమ వంతు బాధ్యతగా ట్రాఫిక్ నియంత్రణ లో భాగస్వామ్యులు కావాలని కోరారు. మన మిర్యాలగూడ ఆటో డ్రైవర్స్ యొక్క డిసిప్లేన్ చూసి ఇతర ప్రాంతాల వారు మాట్లాడుకోవాలి అని అన్నారు. కావాలంటే తానే సొంత ఖర్చులతో ప్రతీ ఆటో డ్రైవర్ కి కాకి కలర్ యాప్రన్ కుట్టిస్తానని అన్నారు. అలాగే ప్రతీ డ్రైవర్ కి లైసెన్సు ఉండాలి. మీ అందరి సహకారం మాకు ఉంటే.. కచ్చితంగా అర్హులైన నిరుపేద ఆటో డ్రైవర్స్ కి ఇందిరమ్మ ఇళ్లు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, ఆటో డ్రైవర్స్, కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ యువత భవితకు రక్షణ

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకై స్కిల్ సెంటర్ కి సంబంధించి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో పద్మశాలి ఫంక్షన్ హాల్లో విద్యావేత్తలు అండ్ లెక్చరర్స్ బృందంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో కల్వకుర్తి పట్టణ కేంద్రంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు, మారుమూల గ్రామీణ ప్రాంత ప్రతిభ గల యువతకు టాస్క్ ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి కల్పనే లక్ష్యంగా స్కిల్ సెంటర్ ఏర్పాటు, ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవరంలో స్కిల్ సెన్సస్(నైపుణ్య ఘణన) కార్యక్రమం చేపట్టి దీని ద్వారా గ్రామాలలో ఉన్న యువతీ యువకులకు పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి శిక్షణ తరగతుల నిర్వహణ, గ్రామీణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ తరగతులు, నిర్వాహణ, గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్య యువత కోసం కూడా ఉపాధి అవకాశాల కల్పన, వచ్చే 15 సంవత్సరాలలో కల్వకుర్తి యువత భవిష్యత్ మార్పే లక్ష్యంగా ఐక్యత స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యావేత్తలు, లెక్చరర్స్ మాట్లాడుతూ కల్వకుర్తిలో స్కిల్ సెంటర్ ఏర్పాటు నియోజకవర్గ మారు మూల ప్రాంత ప్రతిభ గల యువత భవిష్యత్ ఒక వరం, అందుకు కృషి చేస్తూ విద్యావేత్తలు సలహాలు సూచనలు తీసుకున్నామని తెలిపారు.

# పర్యావరణ రక్షణలో యువత భాగస్వామ్యం కీలకం

**కుదిరిన పర్యావరణ ఒప్పందం**



బర్కత్పురాలోని రాజవహదూర్ వెంకటరామిరెడ్డి కళాశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, రాజా బహదూర్ వెంకట రామ రెడ్డి మహిళా కళాశాల మధ్య పర్యావరణ పరిరక్షణ, విద్యకు అంకితమైన ఎం ఓ యు ఒప్పంద కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య జి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం ను రక్షించడంలో యువత భాగస్వామ్యం కీలకమని, ప్రస్తుత పరిస్థితులలో దినచర్యలో భాగం కావాలి. పర్యావరణంను కాపాడుకోవడానికి గ్రూప్స్ గా కాలేజ్ లో ఏర్పడి పర్యావరణ ఉద్యకారులు గా ఏకం కావాలి. వీలైనంత మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలి. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటిని రక్షించడం కూడ అంతే ముఖ్యమన్నారు. ఈ ముఖ్యమైన ప్రయత్నం విద్యార్థులు మరియు అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని చూసింది. స్థిరత్వం, పర్యావరణ అవగాహనపై సామూహిక నిబద్ధతను బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ రెడ్డి, ప్రొ.జి.గోపాల్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, పర్యావరణవేత్త రజని సింధూరి, తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు సన్మాన మహొత్సవం



**విశ్వంభర: సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఆత్మీయ వేడుకోలు సన్మాన మహొత్సవ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్ పర్సన్ గడిచిన ఐదు సంవత్సరాలు సూర్యాపేట పట్టణ అభివృద్ధికి నాకు సహకరించిన కౌన్సిల్ పాలకవర్గానికి మున్సిపల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పాలకవర్గం సూర్యాపేట చరిత్రలోనే ఎంతో ఆదర్శంగా ఉంటుందని అన్నారు. కరోనా వ్యాధి వ్యాపిస్తున్న లెక్కచేయకుండా ప్రజల్లో ఉండి ప్రజల ప్రాణాలు కాపాడి, అదేవిధంగా ఎన్నో నిలిచిపోయే ఉన్నత కార్యాలయాలు, మెడికల్ కాలేజ్ మీనీ ట్యాంక్ బండ్ లాంటివి మరెన్నో నిర్మించి సూర్యాపేటకు బహుమతిగా అందించామని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజల్లో ఎలా ఉన్నారో ఇకపై కూడా ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను నెరవేరుస్తూ మరల ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించి కౌన్సిల్ పాలకవర్గంలో నిలుస్తారని ఆశిస్తున్నానని అన్నారు. తదన అనంతరం కౌన్సిలర్ అందరూ వారి వారి అనుభవాలను తెలియజేస్తూ వారిని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ గౌరవ కౌన్సిలర్ల పదవీకాలం తీరిన మీరు చింతపడాల్సిన అవసరం లేదు మీరు ప్రజలకు అధికారులకు మార్గదర్శకులుగా ఉంది ప్రజల సమస్యలు ఎప్పుడు తీసుకువచ్చిన వాటిని నెరవేర్చుటకు నేను మా అడ్మినిస్ట్రేటివ్ మీకెప్పుడు అందుబాటులో ఉంటాము అని కమిషనర్ అన్నారు. తదనంతరం గౌరవ కౌన్సిలర్లు అందరికీ సన్మానం చేసి వారి చిత్రపటాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఈఈ కిరణ్, డిఈ సత్య రావు, రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ఐ గౌస్, టీపీఓ సోమయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## కృషి సాధనతోనే లక్ష్యం సాధించవచ్చు

**– డీఎం గోపాల్ రెడ్డి**



**విశ్వంభర, ఎల్బీనగర్:** పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని నారాయణ పాఠశాల డీఎం గోపాల్ రెడ్డి, సీఓ మదనాచారి పేర్కొన్నారు. నారాయణ సీఈవో పాఠశాల విద్యార్థి ఎం కుషాల్ గౌడ్ తెలంగాణ నుంచి హ్యాండ్ బాల్ టీం నుంచి జాతీయస్థాయి ఫైనల్స్ కు ఎంపికై ప్రథమ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా కుశాల్ గౌడ్ ను శాలువాతో సత్కరించి సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏ రంగంలోనైనా తిరిగితనాన్ని పక్కనపెట్టి కష్టపడాలన్నారు. సాధన కృషితోనే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా సాధించవచ్చున్నారు. ధైర్యంతో ముందుకు సాగుతూ తప్పులను స్వయంగా గ్రహించి వాటిని సరిదిద్దుకున్నప్పుడే విజయం సాధ్యమవుతుందన్నారు. ఆటలతోపాటు చదువుపై కూడా ఆసక్తిని పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీ పీ టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ అలీ, పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లాయర్స్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ




**విశ్వంభర, హైదరాబాద్:** లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి, భువనగిరి బార్ ప్రెసిడెంట్ హరినాథ్, యాదాద్రి భువనగిరి జిల్లా లోని అత్యున్నత న్యాయస్థానం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ్, లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి, లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు బార్ సోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల యొక్క సమాచారాన్ని సేకరించి న్యాయవాదులకు క్యాలెండర్ ని రూపొందించడం చాలా గర్వకారణం. నర్రి స్వామి లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్స్ లోని అడ్వకేట్ ల సమాచారాన్ని సేకరించడం సామాజిక చైతన్యం కోసం కృషి చేస్తున్న స్వామి అభినందనీయులు అన్నారు. లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ మాట్లాడుతూ న్యాయవాదుల్లో సామాజిక చైతన్యం కోసం లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ క్యాలెండర్ ను నేను పుట్టిన జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషకరం అన్నాడు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హరినాథ్ సీనియర్ న్యాయవాది నర్సిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జూకంటి రవీందర్, ప్రసాద్, కేశవరెడ్డి, రవీందర్ రెడ్డి, నరహరి, అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం



**విశ్వంభర, షాబాద్:** పెదవేడు గ్రామంలో సోమవారం రోజు కాన్ సెర్న్ ఇండియా ఫౌండేషన్ వారు పెదవేడు మిషన్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు ఈ శిబిరా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెదవేడు మాజీ సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్ గౌడ్, గోల్డ్ ఛైర్మన్ అనిత గోవర్ధన్ గౌడ్, రాజు గౌడ్, వంశీ గౌడ్, కృష్ణ గౌడ్, యాదగిరి, మురళి, శ్రీధర్, శీను, నాని, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పాదయాత్ర



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ అంబర్ పేట్ డివిజన్ నరేంద్ర నగర్ లో స్థానిక సమస్యలపై కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పాదయాత్ర చేశాడు. బస్తి ప్రజలను కలిసి వారి సమస్యలను నేరుగా తెలుసుకొని సంబంధిత అధికారుల తో మాట్లాడి సమస్యను త్వరలో పరిష్కరించాలని అన్నాడు. వీధిలైట్ల సమస్య, రోడ్డు ప్యాచ్ వర్క్ సమస్యలను త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోర్ వేయించిన చిలుక



**విశ్వంభర, ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ హరిపూరి కాలనీలో నీటి సమస్య ఉండడంతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి తన సొంత నిధులతో హరిపురి కాలనీలోని మహిళా భవనంలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కృష్ణమూర్తి, నోముల మురళీ, ప్రభాకర్ రెడ్డి, యాది రెడ్డి, యాదగిరి, అనిల్, వంశి, మారం సుజాత రెడ్డి, హేమ రెడ్డి, సుకన్య, అనిత, జి. పద్మజ, వనజ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ పెన్షన్ స్కీం ఇవ్వాలని ఎమ్మార్వోకు వినతి



**విశ్వంభర, మేడిపల్లి:** కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ (కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం)కు బదులుగా ప్రవేశపెట్టిన యూపీఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీం) ను జగిత్యాల జిల్లా భీమారం మండలం ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు పీఆర్టీయూ నాయకులు వ్యతిరేకిస్తూ సోమవారం భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్ లో చేర్చవద్దని, ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలని వినతి పత్రాన్ని భీమారం మండల తహసీల్దార్ గారికి ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పీఆర్టీయూ, మండల శాఖ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ రావు, భీమరం మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తోపాటు శ్రీ భూమయ్య, ప్రశాంత్, శ్రీనివాస్ తో పాటు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**విశ్వంభర, మేడిపల్లి:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సీహెచ్ నాగమణి, బీ జశ్వంత్, సీహెచ్ విగ్నేష్ పెద్దపెల్లి జిల్లా లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ లక్ష్మీరామ్ నాయక్ ప్రకటించారు. ఎంపికైన విద్యార్థులు మెదక్ జిల్లాలో పాల్గొననున్నారు అని వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆష్ఫాక్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ కవిత శోభన్, గ్రామ పెద్దలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## ఉర్దూ మీడియం పాఠశాలలో ఉర్దూ టీచర్లను నియమించాలి

**– మర్కజి కమిటీ మిల్లతే ఇస్లామియా కమిటీ**



**విశ్వంభర, మెట్‌పల్లి:** మెట్‌పల్లి పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాలలో ఉర్దూ ఐదు టీచర్ పోస్టులు ఉండగా ప్రస్తుతం ఒకరే విధులు నిర్వహిస్తున్నారని ఇటీవల ఉర్దూ టీచర్ ట్రాన్స్ఫర్ పై వెళ్లారు. ఆయన స్థానంలోఒక తెలుగు టీచర్ ను డిప్యూషన్ పై వచ్చారు. ఉర్దూ మీడియం పాఠశాలలో అన్ని పాటలు ఉర్దూలో ఉండగా తెలుగు మీడియం టీచర్ ని నియమించడం వల్ల విద్యార్థులకు పాఠాలు అర్థం కాక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా ఉర్దూ మీడియం పాఠశాలలో ఉర్దూ టీచర్లను నియమించాలని ఎమ్మార్వోకు మర్కజి కమిటీ ఇంతే జామి మిల్లతే ఇస్లామియ కమిటీ అధ్యక్షులు రజియుద్దిన్ అక్తర్ జానీ, కమిటీ సభ్యులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మర్కజి ఇన్తేజామి మిల్లతే ఇస్లామియా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోఖిం రైసోద్దీన్, సాదక్, కలీం, ఆరిఫ్, నదీమ్, ఆజార్, జానీ, కలీమ్, జానీ, తమిజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు 'చలో నల్గొండ'




**విశ్వంభర, మిర్యాలగూడ:** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా "మహా ధర్నా" కార్యక్రమం నల్గొండ టౌన్ గడియారం సెంటర్ నందు 28వ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించ నున్నది. ఇట్టి దర్నా కు భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కేటీఆర్ విచ్చేయుచున్నారు. కావున మన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, మహిళలు, రైతులు మరియు కేసీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఉదయం 10 గంటల వరకు వచ్చి ధర్నా లో పాల్గొనగలరని కోరారు. ఈ ధర్నాలో ముఖ్యంగా పూర్తి స్థాయిలో రుణమాఫీ కానీ రైతులు, రైతు బంధు రాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## ప్రజల కోసమే పథకాలు

**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగ సేవలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి అధికారుల కృషి మరియు ప్రతిష్టాత్మక పనితీరును కలెక్టర్ ప్రశంసించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీంగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలు

**విశ్వంభర, మహబూబాబాద్:** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జనవరి 28న మంగళవారం ఉదయం. 10.00 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళశాల నందు మెగా జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం జరుగుతుందని, ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనుటకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పి.జి, ఐ టీ ఐ, డిప్లొమా, బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ, డి. ఫార్మసీ, ఏఎన్ఎం, జీఎన్ఎం, యం బీ ఏ, యం.సి.ఏ మరియు బి. టెక్ నిరుద్యోగ యువతీ, యువకులకు అవకాశం కల్పించబడునని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. దేశీరాం నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా మరియు విద్యార్హత జిరాక్స్ ప్రతులతో జనవరి 28న మంగళవారం రోజున ఉదయం. 10.00 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళశాల నందు జరుగు మెగా జాబ్ మేళా కు హాజరు కావలసినదిగా ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8330954571 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరని అన్నారు.

## మేడిగడ్డ తాండలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం



**విశ్వంభర, అమనగల్లు:** అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లోని 5వ.వార్డులో ఎస్,డీ.ఎఫ్ నిధులతో 5 లక్షల రూపాయలు మంజూరు కావడం తో వాటర్ ట్యాంక్ నుంచి నారాయణ ఇంటి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ రాథోడ్ స్థానిక మాజీ ఎంపీపీ అనిత విజయ్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వినోద, ఏ.ఈ అభిషేక్, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యలతో కలిసి సీసీ రోడ్డు కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినట్టు వంటి హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి కి మేడిగడ్డ తాండ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, డిల్లర్ కృష్ణ, రాంజ్యా నాయక్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా రుద్ర సహిత శత చండీ హెూమం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండల సమీపంలోని దాసర్లపల్లి గ్రామంలో రేవల్లి రాజుశర్మ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రంలో సోమవారం శ్రీ రుద్రసహిత శత చండీ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిలుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దశరథ నాయక్, లక్ష్మి నర్సింహ రెడ్డి, గంప వెంకటేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డికి నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి



**విశ్వంభర, పరకాల:** పరకాల మున్సిపల్ వైస్ ఛైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి సోమవారం ఉదయం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలోని వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి, నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**విశ్వంభర, హనుమకొండ:** పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామం నందు మండల పరిధిలో అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకోగా వచ్చిన 41 మంది లబ్ధిదారులకు సుమారు 11 లక్షల 34వేల 500 రూపాయల విలువ గల చెక్కులను మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలకు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేసామని అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. నిలకలేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు గడ్డం సాయి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్మకూరు వైస్ ఛైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ ఛైర్మన్ కమ్మాగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రూపిరెడ్డి సాయిరెడ్డి, కంటెస్టెడ్ జడ్పీటీసీ పోలేపల్లి బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గంటా నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, రాయపురం సాంబయ్య, పోలేపల్లి శంకర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్, మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**



**విశ్వంభర, మహబూబాబాద్:** ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారి కలిసి సంబంధిత జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులు తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులలో కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని, పాఠశాలకు బోర్ సాంక్షన్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. కేసముద్రం మండలం తౌర్య తండా కు చెందిన వాంకుడొతు గణేష్ కారోబార్ గా గత మూడు సంవత్సరాలుగా తాత్కాలికంగా పనిచేయుచున్నానని గత ఎనిమిది నెలలుగా వేతనం అందక కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉందని పాత బకాయిలతో పాటుగా నెలవారీ వేతనాన్ని సమయానికి ఇప్పించేందుకు దరఖాస్తు చేసుకున్నారు. గార్ల మండలం సీతంపేట కు చెందిన గుమ్మడి రాజు తన అన్న గుమ్మడి మహేష్ స్థానిక మండల ఎం.పి.డి.ఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ ఈ మధ్య కాలంలో అకారణంగా మరణించాడని తన తల్లిదండ్రులు తనపై ఆధారపడినందిన అట్టి ఉద్యోగం తనకు ఇప్పించాలని కోరారు. ఈ విధంగా వివిధ సమస్యలపై మొత్తం (165) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ మధుసూదన రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సీపీవో సుబ్బారావు, ఏ.డి సర్వే ల్యాండ్ అధికారి నరసింహా మూర్తి,డి.పి.ఓ హరిప్రసాద్, గ్రాండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, ఎల్.డి.యం ఆర్.సత్యనారాయణ మూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# సంతు సేవాలాల్ బంజారా భవన్‌కు భూమి కేటాయించాలి

**కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బంజారా నాయకులు**



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర్, బంజారా భవన్ కు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరెంటోతూ బిక్షపతి నాయక్ అధ్యర్యంలోని బంజారా నాయకులు జిల్లా కలెక్టర్ హనుమంతరావుని కలిసి విజ్ఞప్తి చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమి కేటాయించలని కలెక్టర్ కు వ్రాసిన లెటర్ ను సోమవారం భువనగిరి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ని కలిసి అందజేశారు. మండలం లో 28 తండాలు. 15,000 వేల లంబాడా జనాభా ఉందని కలెక్టర్ కు చెప్పారు. సేవాలాల్ గుడి కి బంజారా భవన్ కు భూమి కేటాయింపు చేయాలనీ కోరారు. ఎక్కడ అవకాశం ఉందొ పరిశీలించి నివేదిక పంపాలని చౌటుప్పల్ ఆర్డీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతూ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ లు కాత్రతు సాగర్, బానోత్ కిషన్, జరుపుల జగన్, పానుగోతు బాలు నాయక్, కరెంటోతూ శ్రీరామ్, కరెంటోతూ గోపి, రాంసింగ్, జరుపుల రఘు, సపవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు చెందిన ముగ్గురికి గౌరవ డాక్టరేట్

**భారత్ గౌరవ పురస్కారం ప్రదానం**



**విశ్వంభర, బషీర్ బాగ్:** ఫేమ్ అచీవర్స్, సెలెబ్రేషన్స్ సెంచరీస్ వారి ఆధ్వర్యంలో ఆగమన్ 2025 కార్యక్రమం రాయల్ సరోవర్ పార్టికొ ఆగ్ర లో జనవరి 31న జరగనుందని పేర్కొంది. ఈ కార్యక్రమంలో భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి కళా, సేవ రంగంలో విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి వారిని జార్జియ డిజిటల్ యూనివర్సిటీ వారు ప్రతి సంవత్సరం గౌరవ డాక్టరేట్, భారత్ గౌరవ పురస్కారం ప్రదానం చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఆర్ట్, కల్చర్ విభాగంలో తెలంగాణ నుండి ముగ్గురికి ఈ అవకాశం దక్కింది. అంకాపూర్ కి చెందిన ఎండపల్లి నాగరాజు, బహుముక ప్రజ్ఞశాలి, రంగారెడ్డి కి చెందిన చిత్తోజీ రాజేష్, సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్, హైదరాబాద్ కి చెందిన భరతనాట్యం కళాకారిణి మదాను దివ్య రెడ్డి లు ఈ గౌరవ డాక్టరేట్ అందుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మిస్ ఇండియ సిమ్రన్ అహుజతో పాటు మరికొందరు రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.

# అన్నదానం ఒక గొప్ప ధార్మిక కార్యక్రమం




విశ్వంభర, కడ్తాల్: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానానికి మించిన దానం మరియు ధార్మిక కార్యక్రమం ఏదీ లేదని అమనగల్ క్లబ్ కడ్తాల్ లో చేస్తున్న ఈ కార్యక్రమాలను కడ్తాల్ లయన్ మెంబెర్స్ అభినందనీయులు అని లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి చెప్పారు. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా పీ డీ జీ లయన్ జి చెన్న కిషన్ రెడ్డి వారి మాతృమూర్తి గంగాపురం సుశీలమ్మ జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ తరఫున కడ్తాల్ గ్రామ బస్సు స్టాండ్ వద్ద ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ సభ్యులందరూ వారి వారి కుటుంబ సభ్యుల జన్మదిన, వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ మీల్స్ ఆన్ వీల్స్ వెహికల్ ద్వారా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారని క్లబ్ పి ఆర్ ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ మహేష్, జిల్లా కేబినెట్ అదనపు కార్యదర్శి తాళ్ళ అంజయ్య, గంప శ్రీనివాస్, బిచ్యానాయక్, వెంకటేష్, జహంగీర్ అలీ, దూదె రాజేందర్, లక్ష్మయ్య, కుమార్ గౌడ్, రాజు, తదితరులు వారి సేవలను అందించారు.

## మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన వేణు



**విశ్వంభర, ఎల్బీనగర్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా సోమవారం బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ బీవీఆర్ వేణు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ పద్మశ్రీకి అర్హుడు అన్నారు. తన జాతి అస్తిత్వం కోసం చేసిన పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించి సముచిత గౌరవాన్ని కల్పించిందన్నారు.

## నల్లగొండ రైతు ధర్నాను విజయవంతం చేయాలి



**విశ్వంభర, రామన్నపేట:** రైతు రుణమాఫీని సగం మందికి ఎగ్గొట్టినందుకు, రైతుబంధు ఎకరానికి 15 వేలు ఇస్తానని మ్మెన్న వానాకాలం ఇవ్వకుండా, ఇప్పుడు 12 వేలకి పరిమితం చేసినందుకు, కూలి రైతులను కూడా మోసం చేసినందుకు నిరసనగా రేపు నల్లగొండలో జరిగే రైతు ధర్నాని రామన్నపేట మండలం నుండి ఎక్కువ సంఖ్యలో రైతులు, రైతు కూలీలు హాజరై విజయవంతం చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## మాజీ సర్పంచ్‌కు నాయకుల ఘన నివాళి



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మాజీ సర్పంచ్ ఇటమోని జంగయ్య యాదవ్ ఆదివారం రాత్రి గుండె పోటుతో మరణించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ యాట నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశవరెడ్డి, గ్రామ నాయకులతో కలిసి జంగయ్య యాదవ్ ఇంటికి వెళ్లి మృత దేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు జ్యోతయ్య, బోస్ వెంకటయ్య,గోపాల్ నాయక్,రాములు,చంద్రయ్య యాదవ్,మాజీ ఎంపీటీసీ యాదయ్య, నుకం శేఖర్, శ్రీరామ్, గోవర్ధన్ వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణంలో భూకంపాలను తట్టుకునే టెక్నాలజీ

**ఎన్ఐటీ పూర్వ డీన్ ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ**



**విశ్వంభర, సంగారెడ్డి:** భూకంపాలను తట్టుకునేలా భవనాలను రూపొందించేందుకు అత్యాధునిక పరిజ్ఞానం, వినూత్న పద్ధతులు అందుబాటులో ఉన్నాయని ఎన్ఐటీ సూరత్కల్ మాజీ డీన్ (విద్య) ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఇంజనీరింగ్ భూకంప శాస్త్రం గత భూకంపాల నుంచి నేర్చుకోవడం' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప నిరోధక భవన నిర్మాణ డిజైన్ కోసం బేస్ ఐసోలేషన్ టెక్నిక్, బ్రేసింగ్ సిస్టం వంటి పలు వినూత్న పద్ధతులు ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఎయిర్ బ్యాగ్ విధానంలో, భూకంపం వచ్చినప్పుడు భవనం కొద్దిగా పైకి లేచి, ప్రకంపనలు తగ్గిపోగానే యథాతథ స్థితికి వచ్చే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులో ఉందన్నారు. భూకంపాలు సహజంగా టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొనడం వల్ల సంభవిస్తాయని, సీస్మోగ్రాఫ్ ద్వారా దాని తీవ్రతను కొలుస్తారని చెప్పారు. భూకంప సంఘటనలకు వ్యతిరేకంగా భద్రత, స్థితిస్థాపకతను పెంచడానికి అనుగుణంగా నిర్మాణాలను రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, నిర్మాణ పద్ధతులు ప్రపంచ వ్యాప్తంగా గణనీయంగా అభివృద్ధి చెందాయని, అయితే అనేక భూకంప ప్రయోగాలు ఖరీదైనవి కావడంతో, అవి సంభవించినప్పుడు వివిధ దేశాల నిపుణులు క్షేత్ర ప్రయోగాల ద్వారా నష్టాన్ని అధ్యయనం చేయడమే గాక, డిజైన్ లోపాలను గుర్తించి, మెరుగైన ఇంజనీరింగ్ పద్ధతులను రూపొందిస్తారని వివరించారు. కుప్పకూలిపోకుండా ఊగగల, శక్తిని గ్రహించగల నిర్మాణాలను రూపొందించడం చాలా అవసరమని డాక్టర్ కట్టా స్పష్టీకరించారు. వంగే గుణము, ఉపబలం సూత్రాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, ప్రకృతి శక్తులను తట్టుకునే భవనాలను మనం సృష్టించవచ్చని, అందులో నివాసం ఉండేవారికి తగిన భద్రత కల్పించవచ్చని అన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**విశ్వంభర, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం బొమ్మపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువకులకు స్టడీ మెటీరియల్ అందజేసిన టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పేద విద్యార్థులు సరైన మెటీరియల్ లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తన దృష్టికి తీసుకువచ్చిన గ్రామ యువకుల కోరిక మేరకు పలువురికి స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. కష్టపడి చదివి ఉన్నత స్థానంలోకి వెళ్లాలని యువకులను దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు మాదరి రాజు, దేవేందర్, శ్రీకాంత్, శేఖర్, రాజేందర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఖాజిపల్లి పాఠశాల



**విశ్వంభర, పటాన్ చేరు:** కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా కాజిపల్లి గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిలుస్తుందని, గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామంలో కెమ్ టెక్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో కోటి తొమ్మిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులతో పాఠశాల నిర్మించడం పట్ల పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ పరిశ్రమలు గ్రామాల పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని కోరారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి నూతనంగా నిర్మించిన పాఠశాలలో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు బాధ్యతతో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, నరసింహ, మాజీ ఎంపీటీసీ భార్గవ్, పరిశ్రమ ఎండి గుల్లపల్లి గోపికృష్ణ, సంస్థ హెచ్ఆర్ శ్రీనివాస్, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ రాష్ట్ర పోటీలకు వర్షిత



**విశ్వంభర, ఇనుగుర్తి:** ఎస్ జే పీ ఐ సాఫ్ట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు మండల కేంద్రం ఇనుగుర్తి హై స్కూల్ 8 వ తరగతి విద్యార్థిని తూళ్ల వర్షిత ఎంపికయింది. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీలలో వర్షిత అసాధారణ ప్రతిభ కనబరిచింది. దీంతో బాలిక ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు మెదక్ జిల్లా తుప్రాన్ లో జరిగే స్టేట్ లెవెల్ పోటీల్లో పాల్గొననుంది. ఎంఈఓ, పాఠశాల హెచ్ఎం జంగారూపా రాణి తో పాటు ఉపాధ్యాయ బృందం వర్షితను, పీడీ ప్రణయ్ ను అభినందించారు.

విశ్వంభర V3 NEWS

## స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీనివాస్ రెడ్డి



**విశ్వంభర, పోచారం:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పాలక వర్గాల పదవీకాలం పూర్తయిన సందర్భంగా పోచారం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా సోమవారం శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కమిషనర్ వీరా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓల్డ్ పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయులు**



**విశ్వంభర, దేవరుప్పుల:** సీపీఎస్ పెన్షన్ విధానానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న యూపీఎస్ పెన్షన్ విధానాన్ని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయబోతున్న తరుణంలో సీపీఎస్ నుండి యూపీఎస్ పెన్షన్ విధానం కాకుండా నేరుగా పాత పెన్షన్ (ఓపీఎస్) విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ అమలుపరచాలని డిమాండ్ చేస్తూ సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి కి ప్రాతినిధ్యం అందజేస్తున్న మండల అధ్యక్షులు అంబటి అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోలి తిరుపతి రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, మెతుకు రాజు, భీమా, రామన్న, వెంకన్న, జ్ఞానా నందకీర్తి, చంద్రశేఖర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల వితరణ



**విశ్వంభర, ఇనుగుర్తి:** మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇద్దరు దివ్యాంగులు పిల్లలమర్రి కవిత, దాసరి ధర్మయ్య లకు అదే గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు చిర్రగోని కిరణ్ గౌడ్ తన సొంత డబ్బులు రూ. 16,000 వెచ్చించి ట్రై సైకిళ్లను సోమవారం అందజేశాడు. దీంతో సంబంధిత దివ్యాంగులు కిరణ్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి



**విశ్వంభర, మెట్‌పల్లి:** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బి గౌతమ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ టి మోహన్ శాల్వాతో సన్మానించి పుష్ప గుచ్చం అందజేశారు. మున్సిపల్ పాలకవర్గానికి ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించినందున జగిత్యాల్ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి లతోపాటు ధర్మపురి రాయికల్ మున్సిపాలిటీలకు గౌతమ్ రెడ్డి ఏ ప్రత్యేక అధికారిగా నియమించారు. ఆదివారంతో పాలకవర్గాల గడువు ముగియడంతో సోమవారం గౌతమ్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, డి ఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి, మీర్జా అస్మతుల్లా బేగ్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్, వెంకటేష్, ముజీబ్, టీఎంసీ సొమ్మిడి శివ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మే 15 నుంచి 26 వరకు సరస్వతి నది పుష్కరాలు



**విశ్వంభర, హైదరాబాద్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో ఈ యేడాది మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది పుష్కరాలకు ఏర్పాట్ల కోసం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ రూ. 25 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్వర్వులిచ్చారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారని తెలిపారు.

# అనురాగ్ యూనివర్సిటీలో తేజస్ టుకే టూ ఫోర్



**విశ్వంభర, పోచారం:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ లో సోమవారం జరిగిన తేజస్ 2 కె 2 ఫోర్ విద్యార్థుల ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలు ప్రదర్శించబడ్డాయి మరియు 30 కి పైగా ప్రభుత్వ పాఠశాలల నుండి 1600 మంది విద్యార్థులు ఆకర్షితులయ్యారు. ఆవిష్కరణలలో ఒకటి లైవ్ సేఫ్, మహాకుంభమేళా లేదా సంధ్య థియేటర్‌లో పుష్ప-2 మూవీ షో తొక్కిసలాట వంటి సామాజిక సమావేశాలలో లైవ్ ఎలక్ట్రికల్ వైర్‌కి మనుషులు సమీపిస్తే గుర్తించి విద్యుత్‌ను డిస్‌కనెక్ట్ చేసి ప్రమాదాలను నివారించడానికి రూపొందించిన పరికరం విద్యార్థులు తిలకించారు. ప్రదర్శనలో ఉన్న కొన్ని ఉత్పత్తుల యొక్క ముఖ్యాంశాలు "లైవ్ సేఫ్" భారీ బహిరంగ సభల సమయంలో విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం ఆటోమేటెడ్ పవర్ కట్-ఆఫ్ సిస్టమ్. తెలియజేస్తూ, ప్రాజెక్ట్‌లో పనిచేసిన నలుగురు సభ్యుల బృందంలోని సభ్యులలో ఒకరైన గ్రేష్మి రత్న మాట్లాడుతూ, మహా కుంభమేళా వంటి సామాజిక సమావేశాలలో, పుష్ప సినిమా ప్రదర్శన సమయం లో ఏర్పడిన తొక్కిసలాంటి పరిస్థితి, వంటి రద్దీగా ఉండే ప్రదేశాలలో మానవుడు లైవ్ వైర్ కు సమీపించినపుడు, వారు అభివృద్ధి చేసిన వ్యవస్థ దానిని స్వయంచాలకంగా గుర్తించి విద్యుత్ సరఫరాను డిస్‌కనెక్ట్ చేస్తుంది మరియు విద్యుత్ మంటలను, ప్రమాదాలను నివారిస్తుందని అజ్ఞాపకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గ్లోరీ స్వరూప, డైరెక్టర్ జనరల్ ఎమ్మెస్ ఎంఈ మీ భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వ మాజీ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంతా టౌటం, టెక్నిప్ ఎఫ్ఎంసీ కంట్రీ హెడ్ అర్జున్ కుమార్ రుమల్లా, సీఈఓ నీలిమ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ అర్చన, స్కూల్ డీన్ డాక్టర్ విజయ్ కుమార్ ఇంజినీరింగ్, ప్రొఫెసర్ యుబి దేశాయ్, అనురాగ్ యూనివర్సిటీ ఛాన్సలర్, బాలాజీ ఉట్ల, వైస్ ఛైర్మన్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ**



**విశ్వంభర, ఎల్బీనగర్:** రజక నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు కింద బకాయి పడ్డ రూ .200 కోట్లను వెంటనే విడుదల చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఎల్బీనగర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ఆమాంచ అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన రేట్ల బోర్డు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచమల్ల బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 36 వేల కటింగ్ షాపులకు ఉచిత విద్యుత్తు సబ్సిడీ బిల్లు వస్తుంది అని ఆ బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తలేదని కరెంట్ డిపార్ట్మెంట్ వారు బిల్లులు కట్టమని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం నుండి 50 కోట్ల బకాయిలు ఉన్నవని ఆ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని, వృత్తి చేసుకుంటూ అకస్మికంగా మరణించిన వారికి 5 లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, ఇతర కార్పొరేటర్ సంస్థలు ఇతర వర్గాల వారు రాకుంట ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా మార్చి 1000 కోట్లు విడుదల చేసి దానికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల వెంకటేష్, ఎల్బీనగర్ అధ్యక్షుడు మంకాల శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రాపర్తి రవీందర్, శివ కుమార్ పెద్ద ఎత్తున దుకాణదారులు పాల్గొన్నారు.

# రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీకాంత్ గౌడ్**



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే తమ లక్ష్యంగా పనిచేస్తూ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయడం కాంగ్రెస్ పార్టీ వేసిన మరో ముందు అడుగు అని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు కీలక పథకాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులకు పంట పెట్టుబడి అందించే రైతు భరోసా, భూమి లేని రైతు కూలీలకు ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ఇందులో అనేకమంది బీసీలు లబ్ధి పొందే అవకాశం ఉందని శ్రీకాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన తరగతుల వారికి(బీసీలకి) కాంగ్రెసు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమం యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ముందడుగు అని, దావోసు లో జరిగిన ఆర్థిక సదస్సు- 2025 తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వరద రావడం అభినందనీయమని అన్నారు. ఎందరు ఏమీ అనుకున్నా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ కులాల కార్యకర్తలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో సమర శంఖారావం పూరించి గ్రామీణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు మీ వంతు కృషి చేయాలని యువ నాయకులు నూతి శ్రీకాంత గౌడ్ తెలియజేశాడు.

# ఫిబ్రవరి 9 నుంచి ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ)లో మరోసారి సమ్మె సైరన్ మోగనుంది. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోనందున సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఆర్టీసీ ఉద్యోగుల నిరసన నినాదాలతో బస్ భవన్ దద్దరిల్లింది.. హైదరాబాద్ ఆర్టీసీ బస్సు భవన్లో సోమవారం సాయంత్రం ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఆర్టీసీ కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చారు. ప్రజలకు నిత్యం సేవలందించే ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆర్టీసీ ఎండీ సజ్జనార్?కు సమ్మె నోటీసు ను అందజేశారు. పలు డిమాండ్లను త్వరలో పరిష్కరించకపోతే వచ్చేనెల ఫిబ్రవరి 9 వ తారీకు నుండి సమ్మె లోకి వెళ్తామని అన్నారు. సమ్మె నోటీసు అందజేత సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, జేఏసీ నేతలు భారీగా బస్ భవన్?కు వచ్చి నిరసన నినాదాలు సైతం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నేతలు మాట్లాడుతూ.. నెలల పాటు పెండింగ్లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చి సంవత్సరం దాటిన కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## స్థాయి మరిచి విమర్శలు చేయొద్దు

**– కందె హరిప్రసాద్**



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపాలిటిలో భవాని గార్డెన్ ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ కందె హరిప్రసాద్ మాట్లాడుతూ నిన్న మాట్లాడిన కాంగ్రెస్ నాయకులకు కౌంటర్ ఇస్తూ మీ మీ స్థాయిలను బట్టి మాట్లాడితే బాగుండని హితువు పలకడం జరిగింది. మా నాయకుడు ఒకే ఒక పార్టీ ఒకే సిద్ధాంతాన్ని నమ్ముతూ గత 40 సంవత్సరాలుగా పార్టీ మారకుండా నిరంతరం భారతీయ జనతా పార్టీలో కొనసాగుతుండడం ఆషామాసి విషయం కాదన్నారు. మా పార్టీ నాయకులది ఒకే పార్టీ ఒకే సిద్ధాంతం కానీ మీరు విమర్శించే ముందు మీ స్థాయి ఏంటో మీరు చూసుకొని మాట్లాడాలన్నారు. మాజీ జాతీయ బీసీ కమిషన్ భ్యులు తల్లోజు ఆచారి ని విమర్శించే స్థాయి మీది కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్లు మున్సిపాలిటి అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఆమనగల్లు బీజేపీ పార్టీ అధ్యక్షుడు కెకె శ్రీను,మనగల్లు మండలం బీజెవైయమ్ అధ్యక్షుడు శ్రీనివాస్,ఫిలీం సెన్సార్ బోర్డు నెంబర్ రాంరెడ్డి, ఆమనగల్లు మున్సిపాలిటీ ఛైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ ఛైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, విజయ్ కృష్ణ, శ్రీశైలం యాదవ్,గోరటి నరసింహ,శ్రీకాంత్ సింగ్, లక్ష్మణ్, సింగం శ్రీను, మేడిశెట్టి శ్రీధర్,పాషా, వడ్డే రాజు జెనిగల గిరి, పత్య నాయక్, రవిరాథోడ్, శ్రీకాంత్ సింగ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై బైక్ ర్యాలీ



**విశ్వంభర, నెల్లికుదురు:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రం నెల్లికుదురులో ఎస్ఐ చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఫ్లెక్సీ, స్లొగన్స్ తో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి భద్రతపై దృష్టి పెట్టి ప్రమాదాలు మట్టు పెట్టాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ డ్రైవింగ్ సురక్షితమన్నారు. సెల్ఫోన్, త్రిబుల్, అతివేగం, మద్యం సేవించి బైకులు నడపడం ప్రమాదకరమన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో పోలీసులు యువకులు పాల్గొన్నారు.

## హుస్సేన్ సాగర్ బోట్లలో అగ్నిప్రమాదం



**విశ్వంభర, హైదరాబాద్:** ప్రతి ఏటా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మహాహారతి కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆదివారం రాత్రి హుస్సేన్ సాగర్ లో బోట్ల నుంచి బాణసంచా పేల్చుతున్న సమయంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ సమయంలో బోటులో ఉన్న ఐదుగురు వ్యక్తులు నీళ్లలోకి దూకారు. దీంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. మంటల ధాటికి రెండు బోట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీనికి కొద్దక్షణాల ముందే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం ఒక జెట్టీలో బాణాసంచాను ఉంచి వాటిని పేల్చేందుకు ఐదుగురు సహాయకుల అందులోకి ఎక్కారు. ఈ జెట్టీని మరో బోటు కు కట్టి సాగర్ లోకి తీసుకెళ్లి బాణసంచా పేల్చడం ప్రారంభించారు. రాకెట్ పైకి వేసే క్రమంలో అది అక్కడే బాణసంచాపై పడి పేలడంతో మంటలు చెలరేగాయి. బొట్లో ఉన్న సుమారు పది మంది కి గాయాలు. కొంతమంది ని యశోద హాస్పిటల్ కి మరికొంత మందిని గాంధీ హాస్పిటల్ కి, సరోజినీ హాస్పిటల్ కి తరలించారు. తీవ్రంగా గాయపడ్డా తూర్పు గోదావరి కి చెందిన గణపతి శరీరం 80 శాతం కాలిపోయినట్లు వైద్యులు చెప్తున్నారు. అంబర్పేట్ కి చెందిన చింతల కృష్ణ, హుజరాబాద్ కు చెందిన సాయి కి స్వల్ప గాయాలయ్యాయి. మరి కొంత మందికి ఐదు నుంచి పది శాతం శరీరం కాలినట్లు వైద్యులు చెప్తున్నారు. ముగ్గురి కండల్లో నిప్పు రవ్వలు పడటంతో మెహది పట్నంలోని సరోజినీ ధవాఖాన లో చికిత్స అందిస్తున్నారు. బాధితులని పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ నాయకులు సోమవారం ఉదయం హుస్సేన్ సాగర్ లో ఒక వ్యక్తి గల్లంతఅయ్యాడనే అనుమానంతో హుస్సేన్ సాగర్ లో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన వ్యక్తి, గాయపడిన వ్యక్తుల కుటుంబాలు ఆ పరిసర ప్రాంతంలో దీనస్థితిలో ఏడుస్తూ కనిపించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే




**విశ్వాంభర, నాగారం:** సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలో వర్ధమానుకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం సోమయ్య, కొండగడప ఎల్లయ్య, వడ్డే మల్లయ్య, బుర్ర వెంకటయ్య మృతి చెందగా సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటారన్నారు. ఆయన వెంట ఆకుల బుచ్చిబాబు, తుడుసు లింగయ్య, పసుపులేటి వెంకటరెడ్డి , పానుగట్టి నరసింహారెడ్డి, యలమ కంటి సోమయ్య, లింగయ్య, బిక్షం, అంబేద్కర్, వెంకన్న, ఎల్లయ్య , రామ్మూర్తి,లింగమల్లు , జయమ్మ, శ్రీనివాస్, యాదగిరి , నరేష్ , రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ సాగర్ బోట్ ప్రమాదం.. గాయపడిన టూరిజం కార్మికులకు న్యాయం చేయాలి

**విశ్వంభర, హైదరాబాద్:** ఆది వారం రాత్రి హుస్సేన్ సాగర్ వద్ద జరిగిన హారతి కార్యక్రమంలో ఫైర్‌వర్క్స్ కార్యక్రమం మూలంగా అగ్నిప్రమాదం లో గాయపడిన టూరిజం ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉచితంగా వైద్య సహాయం అలాగే సెలవులు ఇవ్వాలని, వాటితో పాటు గాయపడిన ప్రతి కార్మికుడికి నష్టపరిహారం రూ. 10లక్షలు ఇవ్వాలని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు వి.యస్.బోస్, ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి డిమాండ్ చేశారు. అలాగే హుస్సేన్ సాగర్‌లో జరుగుతున్న ఏలాంటి ఈవెంట్స్ అయినా వాటిలో ఫైర్‌వర్క్స్ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఈ ప్రమాదంలో మహేందర్ అనే కార్మికుడు ప్రాణాలకు తెగించి ధైర్యంతో స్పీడ్ బోట్‌ను నడిపి అనేక మందిని కాపాడటంలో అతను చూపిన చొరవకు అభినందనలు తెలిపారు. మహేందర్ మరియు ప్రేం అనే కార్మికుడు గాయాలతో ఔట్ పేషెంట్స్‌గా చికిత్స పొందుతుండగా, ప్రణీత్ మరియు సునీత్ అనే కార్మికులు యశోధ సికింద్రాబాద్ హాస్పటల్‌లో ఇన్‌పేషెంట్స్‌గా చికిత్స పొందుతున్నారని అన్నారు. వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని, ఫైర్‌వర్క్స్ కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తికి 90 శాతం కాలి చావుతో పోరాడుతున్నాడని, అదే విధంగా కాంట్రాక్ట్ తరఫున ఫైర్‌వర్క్స్‌కు వచ్చిన ఒక వ్యక్తి అసలు జాడతెలియటం లేదన్నారు. ఇలాంటి సంఘటనపై టూరిస్టు యాజమాన్యం అలాగే రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా యూనియన్‌గా డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించటానికి హుస్సేన్ సాగర్‌లో ఫైర్ కార్యక్రమాలను, ప్రైవేటు వ్యక్తులను నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడీసీ యాజమాన్యం ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వరాదని విజ్ఞప్తి చేశారు.

## బండి సంజయ్ని కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి



**విశ్వంభర, హైదారాబాద్:** ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరా శోభన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మీడియా తో మాట్లాడారు. గద్దర్ బీజేపీ కార్యకర్తలను చంపించారు. అలాంటి వ్యక్తికి పద్మశ్రీ అవార్డులు ఇవ్వాలా.. అని కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడే మాటలా. అని ప్రశ్నించారు. సంజయ్ మాటలు గల్లీ లీడర్ కంటే హీనంగా ఉన్నాయని అన్నారు. గద్దర్ అంటే తెలంగాణ అని, తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని తన అట, పాటలతో ఉర్రూతలూగించిన వ్యక్తి గద్దర్ అన్నారు. ఉద్యమంలో ఆట, పాట లేనిదే ఉద్యమే లేదన్నారు. తన జీవితం మొత్తం పేద, బడుగు, బలహీన వర్గాల కోసం, తెలంగాణ కోసం త్యాగం చేశారన్నారు. అమరుడైన వ్యక్తిని పట్టుకొని అవమానకరంగా మాట్లాడడం ఆయన కుసంస్కారనికి నిదర్శనం అన్నారు. దేశ ప్రధాని మోడీ కూడా తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సంస్కృతి, కళలు గద్దర్ పాటలు, కవితల్లో ప్రతిబింబిస్తాయని మోడీ గద్దర్ మరణించినప్పుడు పంపిన సంతాప లేఖలో పేర్కొన్నారు అన్నారు. అలాగే బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాధలు గద్దర్ పాటలలో ప్రతిబింబిస్తాయన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కలలు, కవితలు పునర్జీవింపజేయడంలో గద్దర్ పాత్ర మరువలేనిదన్నారు. ఆయన కృషి ఎప్పటికీ నిలిచిపోతుందని కొనియాడారు. కళలకు, కవితలకు, సాహిత్యానికి అవార్డు ఇవ్వాల్సి వస్తే గద్దర్ అందుకు పూర్తిగా అర్హులు అవుతారన్నారు. పక్క రాష్ట్రంలో బీజేపీ ని నెత్తిన మోస్తున్నందుకు కళలకు, కళాకారులకు పట్టం కట్టారని ఆరోపించారు. కళలకు, కళాకారులకు అవార్డులు ఇవ్వాల్సి వస్తే ఇంకా తెలంగాణలో గోరేటి వెంకన్న, ఆస్కార్ అవార్డు గెలుచుకున్న చంద్ర బోస్, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారన్నారు. కానీ సంజయ్ వాఖ్యలు చూస్తే బీజేపీకి పని చేస్తేనే అవార్డులు వస్తాయని అన్నట్టుగా ఉందన్నారు. గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో యావత్ తెలంగాణ బండి సంజయ్ హటావో నినాదాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఉత్తరాఖండ్‌లో అమల్లోకి ఉమ్మడి పౌరస్మృతి

**డెహ్రాడూన్:** బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్ లో ఉమ్మడి పౌరస్మృతి సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. దానిలోని విధివిధానాలకు సంబంధించిన పోర్టల్‌ను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆవిష్కరించారు. ఉమ్మడి పౌరస్మృతి ద్వారా పౌరులందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. ఈరోజు ఉత్తరాఖండ్‌కే కాకుండా యావత్ దేశానికి చారిత్రాత్మకమైన రోజని.. దేశంలో యూసీసీని అమలుచేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అమలుతో నిజమైన మహిళా సాధికారత కనిపిస్తుందని పేర్కొన్నారు. వారి హక్కులను కాలరాసే బాల్య వివాహాలు, ట్రిపుల్ తలాక్, విడాకులు, ఆస్తుల వారసత్వం, బహుభార్యత్వం వంటి దురాచారాలను పూర్తిగా రూపుమాపడానికి యూసీసీ తోడ్పడుతుందని ధామి తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి ఏ మతానికి, వర్గానికి వ్యతిరేకం కాదనే విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నట్లు వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 కింద పేర్కొన్న పలు షెడ్యూల్డ్ తెగలను దీనినుంచి దూరంగా ఉంచామని.. తద్వారా ఆ తెగలు వారి హక్కులను పరిరక్షించుకోవచ్చని అన్నారు.

**యూసీసీలోని కీలక అంశాలు!**

వివాహం, విడాకులు, ఆస్తుల వారసత్వం, ఆస్తి వీలునామాల రూపకల్పన వంటి అంశాల్లో లింగ సమానత్వాన్ని సాధించేలా ఉంటుంది. మతాలతో సంబంధం లేకుండా ఉత్తరాఖండ్‌లో లింగ సమానత్వాన్ని సాధించేందుకు దోహదం చేయనుంది. సహ జీవన సంబంధాలను క్రమబద్ధీకరించే నిబంధనలను యూసీసీలో పొందుపరిచారు. సహజీవనం చేస్తున్నవారు ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం తరఫున ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారు. సైనికులు, వాయుసేనలో పని చేస్తున్నవారు, యుద్ధంలో నిమగ్నమై ఉన్నవారు, నౌకాదళంలో ఉన్నవారి కోసం ప్రివిలేజ్డ్ విల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. వారు అత్యవసర పరిస్థితుల్లో ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని వీలునామాను వేగంగా, సులభంగా తయారు చేయించవచ్చు. అన్ని మతాలకు చెందిన స్త్రీ, పురుషులకు కనీస వివాహ వయస్సు ఒకేలా ఉంటుంది. అన్ని మతాల్లో బహుభార్యత్వాన్ని నిషేధించారు. హలాల్ విధానంపై నిషేధం విధించారు.




## వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం



ఢిల్లీః వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదం లభించగా.. విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. వీటిపై ప్రతిపక్ష ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పనిచేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జేపీసీ సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం.

## డ్రైవర్ల కుమార్తెల వివాహానికి రూ.లక్ష.. వారికి ఉచిత ప్రయాణం: ఆప్ మేనిఫెస్టో




**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ (%ఆూూ%) ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టోను ప్రకటించింది. విద్యార్థులు, మహిళల ప్రయోజనాలే లక్ష్యంగా ఆప్ హామీల వర్షం కురిపించింది. పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీనిని విడుదల చేశారు. ఉద్యోగాల కల్పన, మహిళా సమ్మాన్ యోజన, సంజీవని పథకం సహా తదితర హామీలు ఇందులో ఉన్నాయి. వృద్ధులకు ప్రభుత్వ,ప్రైవేటుఆస్పత్రుల్లో ఉచిత వైద్యం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలను కల్పిస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. వీటితో పాటు పలు సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు. మొత్తం 15 గ్యారెంటీలతో మేనిఫెస్టోను విడుదల చేశారు. ఐదేళ్లలో ఇచ్చిన అన్ని హామీలను అమలుచేస్తామని అన్నారు.

### ఆప్ గ్యారెంటీలు ఇవీ..

- నిరుద్యోగులు లేని రాజధానిగా దిల్లీని మార్చడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగాల కల్పన
- మహిళా సమ్మాన్ యోజన పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.2,100
- సంజీవని పథకం కింద.. 60 ఏళ్లు నిండిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులోనూ ఉచిత వైద్యం, నీటి సరఫరా బిల్లులు మాఫీ
- 24గంటల నీటి సరఫరా, యూరప్‌లో మాదిరిగా రోడ్ల నిర్మాణం, యమునా నది శుభ్రం చేయడం
- డా.అంబేడ్కర్ స్కాలర్‌షిప్ స్కీమ్, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు దిల్లీ మెట్రో ప్రయాణంలో 50 శాతం రాయితీ
- పూజారులు, గ్రంథీలు ఒక్కొక్కరికి రూ.18 వేలు, కౌలుదారులకు ఉచిత కరెంటుతో పాటు ఉచిత నీటి సౌకర్యం, మురుగు నీటి వ్యవస్థను పరిష్కరించడం, రేషన్ కార్డులు మంజూరు చేయడం
- ఆటో, టాక్సీ, ఈ-రిక్షా డ్రైవర్ల కుమార్తెల వివాహాలకు రూ.లక్ష అందజేత, వారి పిల్లలకు ఉచిత కోచింగ్, జీవిత బీమా
- రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ)లకు ప్రైవేటు గార్డులను ఆప్ అందించనుంది.

## అంతరిక్షం నుంచి చూస్తే.. కుంభమేళా ఇలా..!



**ప్రయాగ్‌రాజ్:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వైభవోపేతంగా జరుగుతోంది. ఈ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి భక్తులు, పర్యటకులు తరలివస్తున్నారు. అంతరిక్షం నుంచి తీసిన కుంభమేళాకు సంబంధించిన దృశ్యాలను నాసా వ్యోమగామి డోనాల్డ్ పెటిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న నాసా వ్యోమగామి డోనాల్డ్ పెటిట్ అక్కడినుంచి కనిపిస్తున్న కుంభమేళా దృశ్యాలను క్లిక్ మనిపించారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ మహాకుంభమేళా సందర్భంగా గంగా నది వద్ద జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం వెలుగులీనుతోంది అంటూ రాసుకొచ్చారు. ఈ చిత్రాలను చూసిన నెటిజన్లు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. "ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా అంతరిక్ష కేంద్రం నుంచి చాలా అద్భుతంగా కనిపిస్తోంది. ఈ ఆధ్యాత్మక కార్యక్రమం తన అపారమైన స్థాయిని ఈవిధంగా ప్రపంచానికి చాటి చెబుతోంది" అని ఓ నెటిజన్ పేర్కొన్నారు. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణి సంగమంలో పెద్దఎత్తున పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. కాగా, ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో అందుకనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఒక్క రోజునే 10కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు(అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. 144ఏళ్ల తర్వాత గ్రహాల అరుదైన కలయిక ఏర్పడనున్న ఈ సందర్భానికి ప్రత్యేకత ఉండటంతో భారీ రద్దీ నెలకొనబోతోందని అన్నారు. జనవరి 29 ( మౌని అమావాస్య), ఫిబ్రవరి 3 (వసంత పంచమి), ఫిబ్రవరి 12 (మాఘ పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహా శివరాత్రి) పర్వదినాల్లో భక్తులు అమృత స్నానాలు ఆచరించనున్నారు.

## మహా కుంభమేళాలో అమిత్‌షా.. పుణ్యస్నానమాచరించిన కేంద్ర మంత్రి



**ప్రయాగ్‌రాజ్:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు భారీగా భక్తులు క్యూకడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. మరోవైపు జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా వైభవోపేతంగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తున్నారు. ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు(అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వల్ల 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించిందని అంచనా. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడికల్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.

## అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం.. గురుద్వారాల్లోనూ తనిఖీలు..!



**వాషింగ్టన్‌:** చెప్పినట్టుగానే అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అక్రమ వలసదారుల్ని గుర్తించే క్రమంలో గురుద్వారాలనూ వదలడం లేదు. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీకి చెందిన అధికారులు న్యూయార్క్, న్యూజెర్సీల్లోని ఈ ప్రార్థనా మందిరాల్లోనూ తనిఖీలు చేయడంపై సిక్కు సంస్థలు మండిపడుతున్నాయి. గురుద్వారాల పవిత్రతకు ఈ చర్య ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. వేర్పాటువాదులు, అధికారిక పత్రాలు లేని వలసదారులు వీటిని ఉపయోగించుకోవచ్చంటూ అమెరికా స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. "ట్రంప్ యంత్రాంగం ఇప్పటవరకూ వందలమంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ తాను ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు" అని ఇదివరకు వైట్‌హౌస్ వెల్లడించింది. మరోవైపు, అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఎందుకంటే అది పలురకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది. అయితే, వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికా/ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చే వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. సంబంధిత డాక్యుమెంట్లను తమతో పంచుకుంటే వాటిని పరిశీలించి స్వదేశానికి తీసుకువస్తామని పేర్కొంది.

## పరస్పర అవగాహన.. మద్దతే ఇరుదేశాలకు ప్రయోజనం




**ఢిల్లీః** భారత్, చైనాలు పరస్పర మద్దతు, లక్ష్య సాధనలకు ప్రాధాన్యమివ్వాలని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ అభిప్రాయపడ్డారు. భారత్ విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీతో ఆయన నేడు బీజింగ్‌లో సమావేశమ్యారు. పరస్పరం అనుమానాస్పద దృష్టితో చూడటం, దూరంగా ఉంచడం వల్ల ప్రయోజనం లేదన్నారు. గతేడాది జిన్‌పింగ్-మోదీ జరిగిన సమావేశం తర్వాత పరిణామాల్లో వేగంగా మార్పులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. "అవకాశాలను ఇరు పక్షాలు అందిపుచ్చుకోవాలి. ఇద్దరూ ఒక అడుగు ముందుకేయాలి. మరిన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలి. పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. ఇరు దేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాల ఆధారంగానే సంబంధాలు ఉంటాయి" అని వెల్లడించారు. ఆదివారం విక్రమ్ మిస్త్రీ బీజింగ్ చేరుకొన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఇంటర్నేషనల్ డిపార్ట్‌మెంట్ అధిపతి లూజియాన్‌చావ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరు పక్షాలు ఒప్పందాల అమలుపై అభిప్రాయాలను పంచుకొన్నాయి. ఆ తర్వాత ఆ దేశ విదేశాంగ శాఖ సహాయ మంత్రి సన్ వీడాంగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాలకు చెందిన ఉన్నతాధికారులు ఒకే నెలలో రెండు సార్లు సమావేశం కావడం విశేషం. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి నాలుగేళ్లుగా కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ గతేడాది ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనిప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి ఇక కొనసాగుతుందని, ఇరుదేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చని రెండు దేశాలు ఒప్పందంలో పేర్కొన్నాయి. దానిలో భాగంగా కీలక ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైనికులు తమ మౌలిక సదుపాయాలను, ఇతర సామగ్రిని వెనక్కి తీసుకున్నట్లు ఆర్మీ వర్గాలు ఇటీవల వెల్లడించాయి.

## మహారాష్ట్రలో జీబీఎస్ కలకలం.. లక్షణాలివే..!

ముంబయి: మహారాష్ట్ర లో గిల్లైన్ బారె సిండ్రోమ్ కలకలం సృష్టిస్తోంది. తాజాగా సోలాపూర్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మరణించగా.. అందుకు జీబీఎస్ కారణమని అనుమానిస్తున్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. పుణెలో ఇప్పటివరకు నమోదైన జీబీఎస్ కేసుల సంఖ్య 101కి చేరుకుంది. వారిలో 16 మంది వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నారు. మృతిచెందిన వ్యక్తి కూడా పుణెలోనే చికిత్స పొందాడు. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు.

శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది. ఆ రుగ్మత బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరి గా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డయేరియాకు కారణమయ్యే కాంపిలోబ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా జీబీఎస్‌కు కారణం కావొచ్చని వైద్యులు అనుమానిస్తున్నారు. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుంది. దాని బారిన పడిన వ్యక్తుల్లో డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాల ు కనిపిస్తాయి. ఆ ఇన్ఫెక్షన్‌కు రోగనిరోధక వ్యవస్థ ప్రతిస్పందించే క్రమంలోనే జరిగే పొరపాటే కొందరిలో జీబీఎస్‌కు దారితీస్తుంది. ప్రతి వెయ్యి మందిలో ఒకరికే ఈ పరిస్థితి ఎదురవుతుంటుందని వైద్యవర్గాలు వెల్లడించాయి. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు. బాధితుల్లో 80 శాతం మంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత ఆరు నెలల్లో స్వతహాగా నడవగలరు. మరికొంతమందికి మాత్రం ఆ సమయం ఏడాది లేక అంతకంటే ఎక్కువ కూడా కావొచ్చు. ఇక ఈ చికిత్స ఖర్చుతో కూడుకున్నది. ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఒక్కొక్కటి వేలల్లో ఉంటాయి. దీనిని దృష్టిలోపెట్టుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రోగులకు ఊరట కలిగించే ప్రకటన చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా జీబీఎస్ చికిత్స అందిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ వెల్లడించారు.

## ఆ 'మ్యాన్ ఈటర్' మృతి



**తిరువనంతపురం:** వయనాడ్ జిల్లాలో ఇటీవల ఓ మహిళపై దాడి చేసి చంపిన పులిని అక్కడి ప్రభుత్వం మ్యాన్ ఈటర్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ఆ పులి మృతి చెందినట్లు అటవీ శాఖ ప్రకటించింది. సోమవారం తెల్లవారుజామున పులి కళేబరాన్ని అటవీ ప్రాంతంలో గుర్తించినట్లు పేర్కొన్నారు. పులి శరీరంపై ఉన్న గాయాల ఆధారంగా మరో క్రూర మృగం దాడిలో అది మరణించి ఉంటుందని అనుమానిస్తున్నట్లు చీఫ్ ఫారెస్ట్ వెటర్నరీ సర్జన్ డాక్టర్ అరుణ్ జకారియా తెలిపారు. మ్యాన్ ఈటర్‌గా మారిన పులిని చంపాలని ప్రభుత్వం ఆదేశించడంతో దానిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశామని.. ఈ క్రమంలోనే ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో పులి ఉనికిని గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. అయితే సోమవారం తెల్లవారుజామున దాని కళేబరం గాయాలతో లభ్యమయ్యిందని అన్నారు. ఇటీవల ప్రజలు పులులను చూసినట్లు నివేదించిన అన్ని ప్రాంతాలలో అటవీ అధికారులు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపడుతున్నారని కేరళ అటవీశాఖమంత్రి ఏకే శశీంద్రన్ పేర్కొన్నారు. వయనాడ్‌లోని మనంతవాడి సమీపంలోని కాఫీ తోటలో పనిచేస్తున్న రాధ (45) అనే మహిళపై ఇటీవల పెద్దపులిదాడి చేసి.. ఆమె మృతదేహంలో కొంత భాగాన్ని తినేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అటవీశాఖ అధికారి జయసూర్యపైనా పులి దాడి చేసింది. ఇలా వరుస దాడులకు పాల్పడుతుండటం, ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. దీంతో ఆ పెద్దపులిని చంపేయాలని ప్రభుత్వం అటవీశాఖ అధికారులను ఆదేశించింది.

## కొలంబియా యూటర్న్.. ట్రంప్ నిబంధనలకు ఓకే




**వాషింగ్టన్:** అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తూ.. ప్రత్యేక విమానాల్లో వారిని స్వదేశాలకు పంపించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ చర్యలను ముందుగా వ్యతిరేకించిన కొలంబియా అనంతరం వెనక్కి తగ్గి అగ్రరాజ్యం పెట్టిన నిబంధనలకు అంగీకరించిందని వైట్‌హౌస్ పేర్కొంది. కొలంబియా వెనక్కి తగ్గి స్వదేశానికి తిరిగి వచ్చిన పౌరులను ఆహ్వానించడంతో తాము ఆ దేశంపై విధించిన సుంకాలు, పలు ఆంక్షలను నిలిపివేయనున్నట్లు అమెరికా ప్రకటించింది. "అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించడానికి అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. యూఎస్‌లో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందు తున్న తమ పౌరులను వెనక్కి పిలుపించుకోవడానికి ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకొని మాకు సహకరించాలి" అని వైట్‌హౌస్ పేర్కొంది. అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను ప్రత్యేక విమానాల్లో వారివారి స్వదేశాలకు పంపడానికి అగ్రరాజ్యం అనుసరిస్తున్న తీరుపై పలు దేశాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇలా వలసదారులను తీసుకొచ్చే విమానాలను తమ దేశంలోకి అనుమతించమని కొలంబియా తేల్చి చెప్పింది. "కొలంబియా వలసదారులను తీసుకువచ్చే అమెరికా విమానాలను దేశంలోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నా' అని ఆ దేశాధ్యక్షుడు గుస్తావో పెట్రో ఇటీవల పేర్కొన్నారు. వలసదారులను గౌరవంగా పంపించేందుకు అమెరికా నిబంధనలు రూపొందిస్తేనే వాటిని అనుమతిస్తామన్నారు. ఇప్పటికే అమెరికా సైనిక విమానాలను వెనక్కి పంపించినట్లు చెప్పారు. వలస దారులను నేరస్థులుగా చిత్రీకరించకుండా, అమెరికా పౌర విమానాల్లో పంపిస్తేనే వాటిని తమ దేశంలోకి అనుమతిస్తామని పెట్రో పేర్కొన్నారు. దీనిపై ట్రంప్ ఆగ్రహంవ్యక్తంచేశారు. కొలంబియా ఉత్పత్తులపై సుంకాలు 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. కొలంబియన్ ప్రభుత్వ అధికారుల వీసాలను వెంటనే రద్దు చేస్తానని అన్నారు. ఈ చర్యలు ఆరంభం మాత్రమే అని.. తమ నిబంధనలను పాటించి ప్రపంచ దేశాలు తమ పౌరులను తిరిగి వెనక్కి ఆహ్వానించకపోతే వారిపై మరిన్ని సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. మరోవైపు అమెరికా అనుసరిస్తున్న విధానంపై బ్రెజిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలా వలసదారుల చేతులకు సంకెళ్లు వేసి పంపించడాన్ని తీవ్రంగా పరిగణించింది.

## ఆమెను తొలగించండి.. హసీనా కుటుంబంపై బంగ్లా ప్రభుత్వం ప్రతీకారం



**ఢాకాః** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబాన్ని ఇబ్బందిపెట్టేందుకు అక్కడి ప్రభుత్వం వెనుకాడటం లేదు. ఇప్పటికే పలు కేసుల్లో ఆమె కుటుంబసభ్యుల పేర్లను చేర్చిన యూనస్ సర్కారు తాజాగా ఆమె కుమార్తె సైమా వాజెద్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ పదవి నుంచి తప్పించేలా పావులు కదుపుతోంది. ప్రస్తుతం సైమా డబ్ల్యూహెచ్‌వో ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె దిల్లీ కేంద్రంగా పని చేస్తున్నారు. వృత్తిరీత్యా సైకాలజిస్ట్ అయిన సైమా.. నాడీ సంబంధ రుగ్మతలపై పని చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఆమెను ప్రాంతీయ డైరెక్టర్‌గా ఎంపిక చేసింది. దీంతో 2024 జనవరిలో ఆమె బాధ్యతలు చేపట్టారు. బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చెందిన యాంటీ కరెప్షన్ కమిషన్(ఏసీసీ) సంస్థ తన దర్యాప్తులో సైమాపై పలు ఆరోపణలు చేసింది. ఇక చర్యలు తీసుకోవడానికి వీలుగా ఆ సంస్థ పావులు కదుపుతోంది. "ఆమెను డబ్ల్యూహెచ్‌వో పదవి నుంచి తప్పించేందుకు ఏసీసీ ఇప్పటికే పలు చర్యలు తీసుకొంది. ఇందులోభాగంగా ఏసీసీ దేశంలోని వైద్య, విదేశాంగశాఖలకు లేఖలు పంపేందుకు అంతా సిద్ధం చేశాం" అని ఓ అధికారి పేర్కొన్నారు. మరోవైపు షేక్‌హసీనాను అరెస్టు చేయడానికి కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అవసరమైతే అంతర్జాతీయ మద్దతు కూడగడతామని వెల్లడించింది. ఈక్రమంలో అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ ఇప్పటికే అరెస్టు వారెంట్లు జారీ చేసింది. ఇక ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ న్యూదిల్లీకి పలు మార్లు లేఖలు రాసింది. హసీనా ప్రభుత్వం అనంతరం అధికారం చేపట్టిన మహమ్మద్ యూనస్ హయాంలో భారత్‌తో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతేకాదు.. పాక్‌తో ఢాకా అంటకాగుతోందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

# కండువా మార్చేది లేదు..స్వతంత్రంగానే కొనసాగుతా

మంద కృష్ణ మాదిగ




**విశ్వంభర, బషీర్ బాగ్:** వర్గీకరణను జీర్ణించుకోలేక పోతున్న కొన్ని శక్తులు పథకం ప్రకారం తనపై రాజకీయ ముద్ర మోపి, లక్షలాది మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని, వర్గీకరణ అమలయ్యేంత వరకు తాను పోరాడుతూనే ఉంటానని, భవిష్యత్తులో కూడా ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకునేది లేదని, స్వతంత్రంగానే తన కార్యకలాపాలు కొనసాగిస్తానని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితీ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సోమవారం 'లక్ష డప్పులు – వేల గొంతుల' కార్యక్రమంపై మీట్ ది ప్రెస్ నిర్వహించారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె.విరాహత్ అలీ మీట్ ది ప్రెస్ కు సమన్వయ కర్తగా వ్యవహారించగా ,టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు మందకృష్ణమాదిగ సమాధానమిచ్చారు. సుప్రీం కోర్టు తీర్పును కూడా రాష్ట్రంలో గౌరవించక పోవడం విచారకరమన్నారు. ఎస్ సీ వర్గికరణను అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారన్నారు. వర్గీకరణను అమలు చేసేందుకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి, దేశంలోనే తెలంగాణ మొట్టమొదలుగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణను అమలు చేయకుండా కాంగ్రెస్ మాల సామాజికవర్గం ప్రజా ప్రతినిధులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ను శాసిస్తున్న మాల సామాజిక వర్గం వత్తిళ్లకు తలొగ్గిన సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలు చేయడం లేదన్నారు. అందుకే హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తేదీన 'లక్ష డప్పులు – వేల గొంతుల' సాంస్కృతిక కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. గత సంవత్సరం ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని, నాలుగు నెలల 26 రోజులు గడుస్తున్న రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణను అమలు చేయడం లేదని మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. అందరికంటే ముందే తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తగ్గారన్నారు. వర్గీకరణను చేయకుండానే ఉద్యోగ నోటిఫికేషన్లను జారీ చేస్తున్నారని, గ్రూప్ -1, 2, 3 అమలు భర్తీ చేసేందుకు రంగం సిద్దం చేశారన్నారు. వర్గీకరణ జరగకుండానే ఇప్పటికే టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఈ మూడు మాటలకు రేవంత్ రెడ్డి కట్టుబడి ఉంటే తాము రోడ్డు ఎక్కాల్సిన అవసరం ఉండేదికాదన్నారు. అందుకే తాము సాంస్కృతిక, వాయిద్యా ఉద్యమాన్ని చేపడుతున్నామని వివరించారు. వర్గీకరణపై సమాజం ఎటువైపు ఉండాలనే అంశంపై ప్రస్తుతం చర్చ జరుగుతుందన్నారు. సమాజమంతా వర్గీకరణ న్యాయమైందని, వర్గీకరణకే మద్దతు ఇస్తుందని తెలిపారు. ఎస్సీల జాబితాలో 59 కూలాలు ఉంటే, 58 కులాలు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయన్నారు. వర్గీకరణ న్యాయమైనదే అనే విషయాన్ని అనేక కమిషన్లు తమ నివేదికలు సమర్పించాయన్నారు. తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా వర్గీకరణకు మద్దతు ఇచ్చాయని, దేశంలో మెజారిటీ పార్టీలు వర్గీకరణకు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ ఎంఎల్ఎలు మద్దతు ఇచ్చారన్నారు. జాతీయ స్థాయిలో జేడీఎస్, ఆప్, శివసేన, లాలు ప్రసాద్ యాదవ్ పార్టీలు మద్దతు ఇచ్చాయని తెలిపారు. వర్గీకరణపై 1999లో రాష్ట్రపతి అభిప్రాయం కోరిందని, అప్పటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ వర్గీకరణ అమలు చేయాలని స్పష్టం చేశారన్నారు. యూపీఏ ప్రభుత్వ హయంలో ఉషామేహ్రా కమిషన్ ఏర్పాటు చేశారని, ఉమ్మడి రాష్ట్రంలో నాలుగేళ్లు వర్గీకరణ అమలు జరిగిందని వివరించారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీం తీర్పు వచ్చిన 24 గంటల్లోనే రద్దు చేయించారని, 1999లో నోటిఫికేషన్ వర్గీకరణ అమలు చేశారని అన్నారు. ఇప్పుడు అనుకూలంగా తీర్పు వచ్చి నాలుగు నెలల 26 రోజులవుతున్నప్పటికీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రద్దు అయిన చట్టాన్ని పునరుద్దరించాలన్నారు. వందల సంవత్సరాల క్రితమే డప్పులు ప్రజలకు సమాచారం అందవేశాయని మంద కృష్ణ మాదిగ అన్నారు. ఫిబ్రవరి 7న మాదిగల గుండె చప్పుళ్లు, కోట్లాది మంది ఆకాంక్షలు, కోట్ల గొంతుకలతో ప్రపంచంలోనే మొట్టమొదటి సాంస్కృతిక వాయిద్యా ఉద్యమానికి హైదరాబాద్ వేదిక కాబోతుందన్నారు. తాము గతంలో నిర్వహించిన అనేక పోరాట కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి పాల్గొని సంఘీభావం ప్రకటించారని, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఒక్క వ్యతిరేక ప్రకటన కూడా తాము ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ను శాసించే రెండు కుటుంబాలు రేవంత్ రెడ్డికి బ్రేకులు వేశాయని తెలిపారు. ఒక మల్లు, మరోకటి వెంకట స్వామి కుటుంబం మాత్రమే బ్రేకులు వేస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు కుటుంబాలకు కాంగ్రెస్ లో మంచి పలుకుబడి ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ నేత కె.సి.వేణుగోపాల్ వర్గీకరణను అమలు చేయవద్దు అని చెప్పడంతోనే రేవంత్ రెడ్డి అమలు చేయడం లేదన్నారు. రాహుల్, మల్లికార్జున్ ఖర్గే తమ ఎన్నికల మేనిఫేస్టోలో వర్గీకరణకు అనుకూలమని ప్రకటించిన విషయాన్ని కృష్ణ మాదిగ గుర్తు చేశారు. గద్వాల్ సభలో రాహుల్ గాంధీ ప్రకటించారని, కాంగ్రెస్ జాతీయ కమిటీ ఆమోదం లేకుండానే ప్రకటించారా? అని ప్రశ్నించారు. లేఖరాసి ఊరుకున్నారమో..పద్మ అవార్డులు తనకు ప్రకటించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారన్నారు. కానీ తాము పంపించిన జాబితాలో ఎవ్వరికీ రాలేదని అన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గద్దర్, అదేశ్రీ, గొరటి వెంకన్న లాంటి వారి పేర్లతో జాబితా పంపించారని, కేవలం లేఖరాసి ఊరుకున్నారమోనని అనుమానం వ్యక్తం చేశారు. పద్మ అవార్డులు ఇవ్వాల్సిన వ్యక్తుల ప్రతిభ గురించి కేంద్రానికి చెప్పి ఇప్పించాల్సిందని చెప్పారు. మాదిగ రిజర్వేషన్ పాటు సామాజిక ఉద్యమాలు నడిపిన నేపథ్యం తనకు ఉందన్నారు. ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ లాంటి సామాజిక మార్పులు తీసుకొచ్చిన చరిత్ర తనదని అన్నారు.

## అయోడిన్ లోపంతో ఆరోగ్య సమస్యలు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్




**విశ్వంభర, మహబూబాబాద్:** భారతదేశంలో అయోడిన్ లోపం రుగ్మతలు (ఐడీడీ) మరియు అనారోగ్యకరమైన ఆహార పద్ధతులు ముఖ్యంగా పిల్లలు, యుక్తవయసులో గణనీయమైన ప్రజారోగ్య సవాళ్లను ఎదురుకోవడానికి ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆవరణలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ కి ( ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్త లకు) రెండు రోజుల శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు అయోడిన్ లోపం, అనారోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహనను పెంపొందించడంలో, నివారణ చర్యలను అనుసరించడంలో ఈ శిక్షణ కార్యక్రమము ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రాక్టికల్ టూల్స్ ద్వారా, శిక్షణ ఇవ్వడం ద్వారా కమ్యూనిటీలతో సన్నిహితంగా పనిచేసే వారి జ్ఞానం, వైఖరులు అభ్యాసాలను మెరుగుపరుస్తుందని, అయోడిన్ లోపం రుగ్మతలను ఎదుర్కోవడానికి మరియు ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడానికి ఫ్రంట్లైన్ వర్కర్ ల సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని, అయోడిన్ లోపం వలన గర్భిణీ స్త్రీలకు పిల్లలకు మరియు కౌమార దశలో ఉన్న వారి ఆరోగ్యాన్ని ఆందోళన కలిగిస్తుందని, అయోడిన్ ఆహారంలో లేకపోవడం వలన గైటర్ క్రిటినిజం న్యూరో మోటర్ లోపాలు, శారీరక మరియు మెంటల్ రిటార్డేషన్ సంభవించునని, ముఖ్యంగా సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు తినాలని, సముద్ర ఆహారాలు చేపలు, గుడ్డు పాలు మాంసాహారం వంటి పాల ఉత్పత్తులు, బచ్చలి కూర మాంసం వంటి ఇనుము అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలని, విటమిన్ సి అధికంగా ఉండే ఉసరీ, జామ, నిమ్మ పండ్లను తీసుకోవాలని, పాలు, పెరుగు క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు వారి వారి విధి నిర్వహణలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోమోమ, మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిస్టిక్ కో ఆర్డినేటర్ ప్రభాకర్, ఔట్రీచ్ వర్కర్ కవిత మంజుల, సునీత, క్రాంతి కుమార్, సరస్వతి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీధి మరమ్మత్తుకు శ్రమదానం



**విశ్వంభర, ఇనుగుర్తి:** మండ లంలోని చిన్ననాగారం బురుజు గడ్డ వీధి దారి మరమ్మతు కోసం ఆ బజారు వ్యక్తులు సోమవారం శ్రమదానం చేసి బాగు చేసుకున్నారు. 5 సం.ల క్రితం సైడ్ కాలువ, సీసీ రోడ్డు నిర్మాణంలో భాగంగా దారిలో మోరి వేయడానికి పెద్ద గుంత తవ్వి వదిలివేశారు. ఇప్పటికీ పూర్తి చేయలేదు. వీధి ప్రజలతోపాటు గ్రామస్తులు బాటసారులకు ఆ దారి ఇబ్బందిగా మారింది.ఇక చేసేది లేక ఆ బజారు కు చెందిన పెదగోని రాజు గౌడ్, బొమ్మర రమేష్,వీరగోని రాములు, బొమ్మెర సతీష్,బొమ్మెర లచ్చయ్య తదితరులు స్వయంగా మట్టిని తీసుకువచ్చి గుంతను పూడ్చివేసి మరమ్మతు చేసుకున్నారు.దీంతో ఆ బజారు ప్రజలతో పాటు గ్రామస్తులు వారిని అభినందిస్తున్నారు.

## జిల్లా ఆసుపత్రిలో మెరుగైన సేవలు



**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్య సేవలను మెరుగుపరిచే దిశగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అందించిన కొత్త వెంటిలేటర్లును శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వెంటిలేటర్ల ప్రారంభం ద్వారా అత్యవసర వైద్య సేవలు మరింతగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ద్వారా 32 లక్షల విలువగల వెంటిలేటర్లు ఇవ్వడం పట్ల అభినందించారు. మన జిల్లాతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి వైద్య సేవలకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తుంటారని, అత్యవసర వైద్య సేవలకు ఎం ఆర్ ఐ పరికరం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 2 నెలల క్రితం వెంటిలేటర్లు ఇవ్వాలని ప్రతి పాదనలు ఇవ్వగా హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ సి.ఎస్.ఆర్ నిధులతో వెంటిలేటర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవల్లో భాగస్వాములు అయినందుకు అభినందించారు. ఏదేని అత్యవసర సేవలకు వచ్చిన వ్యాధి గ్రస్థులు, ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించడానికి ఈ పరికరాలు చాలా ఉపయోగకరమని తెలిపారు. ఎంఆర్ఐ పరికరం చాలా అవసరం ఉందని, మంజూరుకు ప్రతిపాదనలు ఇస్తామని బోర్డు నుండి అనుమతి ఇవ్వాలని సూచించారు. అంతకు ముందు ఐసీయూ యూనిట్ ను పరిశీలించి, చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్థులకు అందుతున్న వైద్య సేవల గురించి పేసెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. హెచ్ డీ ఎఫ్ సీ రీజినల్ హెడ్, వేంకటేశ చల్లవార్ మాట్లాడుతూ 7 గ్రామాలలో పాఠశాలలకు డిజిటల్ తరగతులకు పరికరాలు ఇచ్చామని, 9 మరుగుదొడ్లు, మత్స్యకారులకు బోట్లు, లైఫ్ జాకెట్లు, నెట్లు, సోలార్ లైట్లు ఇచ్చామని సంవత్సరం నుండి ఈ జిల్లాలో హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకు సీ ఎస్ ఆర్ నిధులు ఇస్తున్నామని, భవిష్యత్ లో మరిన్ని పరికరాలు ఇచ్చే విధముగా కృషి చేస్తామని తెలిపారు. 140 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్లు, రైతులకు 6 కోట్లు నిధులు ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ నవీన్, హెచ్ ఎఫ్ సి జోనల్ హెడ్ ఎం.కరుణాకర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ రాజేష్, బ్యాంకు మేనేజర్ భూక్యా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ రోహిణిని సన్మానించిన టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



**విశ్వంభర, బషీర్ బాగ్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రశంసా పురస్కారాన్ని జారీ చేశారు. హైదరాబాద్ జిల్లా జిల్లా విద్యా అధికారిణి ఆర్.రోహిణి, రజిత సెక్టోరల్ ఆఫీసర్, డబ్ల్యూ.ప్రవీణ, సూపరింటెండెంట్, రాణి హైదరాబాద్ జిల్లా సాంకేతిక నిపుణురాలు డీఈఓ రోహిణి అంకితభావం, కృషి, క్రమశిక్షణ కలిగిన ఉద్యోగులకు ప్రశంసా పురస్కారాన్ని అందజేశారు. విజయలక్ష్మి, సుగుణ రెడ్డి, జయంతి రెడ్డి, ఫయాజ్, ముక్తాదర్, మొహమ్మద్ ముజాహిద్ అలీ, దేవిప్రసాద్ రమేష్, పవన్, పరమేష్ లు ఉన్నారు. సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్. అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఫిరోజ్, ముజాహిద్ అలీ, ప్రియదేవ్ లు హైదరాబాద్ డీఈఓ ఆర్.రోహిణి కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, అరుణ, లావణ్య, జి. రాజ్కుమార్, విజయలక్ష్మి, ప్రవీణ, డి.శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, సుగుణారెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్, అర్చన, రాజేందర్, రజిత, కనీజ్ ఫాతిమా, ఉమాదేవి, బసీర్ అహ్మద్, హేమాదేవి, బసీర్ అహ్మద్ ఒవైస్, శోషిల్వా, హేమావయ్య, యోగేందర్, యువేందర్ల సమక్షంలో శాలువా, పుష్పగుచ్ఛంతో అలీ, అల్తాఫ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**విశ్వంభర, కూకట్ పల్లి:** సమాజంలో ఫోర్త్ స్టేట్ గా చెప్పుకునే జర్నలిజం విలువలను దిగజార్చే విధంగా వ్యవహారిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మండల తహసీల్దార్ నీ కోరారు. సోమవారం కేపీహెచ్ బీ కాలనీలోని మండల కార్యాలయం లో తహసీల్దార్ స్వామి నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోర్లు వేసే దగ్గర కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, జర్నలిస్టుల పేరుతో సామాన్యులను బెదిరించడమే కాకుండా ఉన్నతాధికారులకు ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. జర్నలిస్టుల పేరు చెప్పుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారని తాహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఇలా పాల్పడుతున్న రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ స్వామి నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘాలు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొందరు చేస్తున్న తప్పుడు పనులతో నిజమైన జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జర్నలిస్టులు అందరు కలిసి తీసుకున్న నిర్ణయం మంచి పరిణామాలకు దారి తీస్తుందన్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నటువంటి తమ సిబ్బంది పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సంఘం రాష్ట్ర నాయకులు దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, లక్ష్మణ్ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం ఏ కరీం, జర్నలిస్టుల సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు, చంద్ర, సదా మహేష్, మాణిక్య రెడ్డి, నాగరాజు, హరిబాబు, సాగర్ రెడ్డి, హరి, పవన్, సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

## హైడ్రా ప్రజావాణికి కొనసాగుతున్న ఫిర్యాదులు

**రాత్రి వరకూ 78 ఫిర్యాదులను విచారించిన కమిషనర్**

**విశ్వంభర, హైదరాబాద్:** హైడ్రా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి ఫిర్యాదులు కొనసాగుతున్నాయి. సోమవారం మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం నిర్వహించిన మూడో ప్రజావాణికి.. ఔటర్ రింగురోడ్డు పరిధివరకూ నలువైపుల నుంచి ఫిర్యాదు దారులు వచ్చి హైడ్రా కమిషనర్‌ను కలిసి వినతి పత్రాలు అందజేశారు.చెరువులు, నాలాలు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదు దారుల సమక్షంలోనే గూగుల్ మ్యాప్స్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించి పూర్తి వివరాలను కమిషనర్ తెలుసుకున్నారు.అక్కడికక్కడే వారి ఫిర్యాదులను విచారించి.. సంబంధిత అధికారులకు ఆయా ఫిర్యాదులను కేటాయించి లోతైన విచారణ చేపట్టాలని కమిషనర్ సూచించారు. స్థానిక అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకుని.. ఫిర్యాదు దారుల సమక్షంలోనే విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు. రెండు వారాల్లో మీ వద్దకే అధికారులు వచ్చి విచారణ చేపడతారని.. అధికారుల ఫోను నంబర్లను కూడా ఫిర్యాదుదారులకు అందజేశారు. 4 వారాలకు సమస్య పరిష్కారం కాకుంటే తర్వాత నేరుగా తానే వచ్చి విచారిస్తానని చెప్పారు. ముందుగా విచారణ జరిపించి.. కబ్జాదారులమీద మీద కేసులు పెట్టాలని సూచించారు. కబ్జాల చెర నుంచి కాపాడిన ప్రభుత్వ భూములు, పార్కుల చుట్టూ ఫెన్సింగ్ వేసి వాటిలో ప్రొటెక్టడ్ బై హైడ్రా అని బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జులై 2024 తర్వాత అనుమతి లేని నిర్మాణాలు జరుగుతుంటే వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలు పెరుగుతున్నాయనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వెంటనే ఈ విషయమై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో పాటు గ్రామాలకు చెందిన మ్యాప్‌లను పరిశీలించి.. వాటి ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధారించాలని సూచించారు. అమీన్‌పూర్ చెరువు, దుర్గం చెరువు, మన్సూరాబాద్ పెద్ద చెరువు, మాసబ్ చెరువు(తుర్కయాంజల్)లను ముందుగా పరిశీలించాలన్నారు.

**ఫిర్యాదులు..**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామం సర్వే నంబరు 119 నుంచి 220 వరకూ ఉన్న 408 ఎకరాల్లో అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని పలువురు ఫిర్యాదు చేశారు. గతంలో 3800 మంది అక్కడ గ్రామపంచాయతీ లే ఔట్‌లో ఇంటి స్థలాలు కొని రిజిస్టర్ చేసుకుంటే.. ఆ భూమి ప్రభుత్వానిది అని తేల్చితే.. తామంతా కోర్టును ఆశ్రయించామని హైడ్రా కమిషనర్‌కు వివరించారు. హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ అక్కడ వారు అన్ని వ్యవస్థలను మేనేజ్‌చేసి ఇంటి స్థలాలుగా అమ్మేస్తున్నారని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం కుంట్లూర్ (పెద్ద చెరువు) చెరువులో 2 ఎకరాల స్థలాన్ని కబ్జాచేశారని.. 59 జీవో ప్రకారం రెగ్యులరైజ్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని.. వెంటనే ఆ భూమిని కాపాడాలంటూ ఫిర్యాదు అందింది. నిజాంపేట మున్సిపాలిటీ లోని మొదటి డివిజన్‌లో 2900 గజాల పార్కును స్థానికులు కబ్జా చేస్తున్నారని కేపీఆర్ రెయిన్‌బో కాలనీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ పార్కులో వ్యాయామానికి సంబంధించిన పరికరాలు అమర్చితే వాటిని తొలగించి కబ్జా చేయబోగా తాము అడ్డుకున్నామని.. అక్కడ హైడ్రా బోర్డు పెడితే పార్కును కాపాడినవారౌతారని ఫిర్యాదు చేశారు. చింతలకుంట ప్రాంతంలోని మన్సూరాబాద్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని పెంచేసి తమ ఇంటి స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంలేదని వాసవి గ్రాడ్యుయేట్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. గతంలో ఉన్న గ్రామపంచాయతీ లే ఔట్‌ను 1993లో హుడా ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు.

## ఇంటి, నల్లా ఫర్మిషన్ల కోసం అధికారులను సంప్రదించండి

ప్రత్యేక అధికారుల పాలనలో పారదర్శక ప్రజాపాలన: కే ఎల్ ఆర్



**విశ్వంభర, మహేశ్వరం:** మున్సిపల్, కార్పొరేషన్ల గడువు ముగిసి మహేశ్వరం నియోజకవర్గానికి వచ్చిన ప్రత్యేక అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మూడ్రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ నేటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల అమలులోకి వచ్చిందన్నారు.గత పాలకులు ఏవరైనా ఇంటి, నల్లా, ఇతరాత్ర ఫర్మిషన్ల కోసం వసూళ్లకు పాల్పడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని లక్ష్మారెడ్డి కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పారదర్శకత కోసమే ప్రజాపాలనను తీసుకొచ్చామని కిచ్చెన్న చెప్పారు. మీర్పేట్ కార్పొరేషన్ కు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, బడంగ్ పేట కార్పొరేషన్ కు సీఎం ప్రత్యేక కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలకు బి.శ్రీనివాస్ లను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతుభరోసాను ఎకరాకు రూ.6వేల చొప్పున కర్షకుల ఖాతాల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలను ప్రజలు నమ్మటం లేదన్నారు. ఇచ్చిన ప్రతీహామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని కేఎల్ఆర్ అన్నారు.

## నేడు నల్లగొండ రైతు మహాధర్నాకు ధర్నాను విజయవంతం చేయండి



**విశ్వంభర, నాగారం:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ లు నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ రైతు వ్యతిరేక మహా ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాగారం మండల పార్టీ అధ్యక్షుడు కలెట్లపల్లి ఉప్పలయ్య పిలుపునిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని అంబయ్య , చిల్లర చంద్రమౌళి, దోమల బాలమల్లు , ఈదుల కిరణ్ కుమార్, కూరం వెంకన్న , మంచినీళ్ల మహేందర్, త్రిమూర్తి సుధాకర్, సైదులు మల్లేష్, అశోక్, రాంమూర్తి, ఆంజనేయులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ కేటుగాళ్ల కొత్త ట్రిక్

**విశ్వంభర, హైదరాబాద్:** మల్టీలెవల్ మార్కెటింగ్ మాయలో పడొద్దని ప్రజలకు తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంట్లో ఉంటూనే సంపాదించవచ్చనే కొందరు మోసగాళ్ల ప్రకటనల్ని నమ్మి మోసపోవద్దంటున్నారు. తమ ఉత్పత్తులు కొంటే లాభాలు వస్తాయని బ్రెయిన్ వాష్ చేసే వారితో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. పేరు ఏదైనా సరే మల్టీ లెవెల్ మార్కెటింగ్ అంటేనే పచ్చి మోసమేనని.. అలాంటి వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ 'ఎక్స్'లో ఓ పోస్టర్‌ను పోస్టు చేశారు. "ప్రొడక్ట్‌ల పేరిట చైన్ లింక్ మార్కెటింగ్ జరుగుతోంది. ఇంట్లో సామాన్లు, మెడిసిన్ కొంటే లాభాలంటూ మోసాలకు పాల్పడుతున్నారు. గృహిణులకు సదావకాశం అంటూ ఊదరగొట్టే ప్రకటనలు గుప్పిస్తున్నారు. మీతో పాటూ నలుగురిని చేర్చుకోవాలని బ్రెయిన్ వాష్‌కు పాల్పడుతున్నారు. పేరు ఏదైనా అక్కడ జరిగేది పచ్చి మోసమే. మల్టీ లెవెల్ మార్కెటింగ్ జోలికి వెళ్లకండి. మీ పాటు మరికొందరిని బలి చేయకండి" అని విజ్ఞప్తి చేశారు.

# భారత గ్రాండ్‌మాస్టర్‌తో కరచాలనానికి నిరాకరణ

## విమర్శలు వెల్లువెత్తడంతో క్షమాపణలు చెప్పిన ఉజ్బెక్ గ్రాండ్‌మాస్టర్ యాకుబ్బోయేవ్




**ముంబయి:** టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో ఉజ్బెకిస్థాన్ గ్రాండ్ మాస్టర్ నోదిర్‌బెక్ యాకుబ్బోయేవ్ వ్యవహరించిన తీరు వివాదానికి దారితీసింది. గేమ్ సందర్భంగా భారత గ్రాండ్ మాస్టర్ వైశాలితో కరచాలనం చేయడానికి యాకుబ్బోయేవ్ నిరాకరించాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో.. అతడిపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జరిగిన దానికి చింతిస్తూ ఉజ్బెక్ గ్రాండ్‌మాస్టర్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా క్షమాపణలు చెప్పాడు. వైశాలిపట్ల తనకు ఎలాంటి అగౌరవం లేదని.. కొన్ని కారణాల వల్ల చేయి ఇవ్వలేదని పేర్కొన్నాడు. 'మహిళలు, భారత చెస్ క్రీడాకారుల పట్ల నాకు గౌరవం ఉంది. నా ప్రవర్తన వలన ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే నన్ను క్షమించండి అని అన్నాడు.

**అసలేం జరిగిందంటే..**

నెదర్లాండ్స్‌లోని విజ్కాంజీ వేదికగా టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్ జరుగుతోంది. ఇందులో భాగంగా నాలుగో రౌండ్‌లో నోదిర్‌బెక్, వైశాలి ముఖాముఖి తలపడ్డారు. ఆనవాయితీ ప్రకారం గేమ్ ప్రారంభానికి ముందు వైశాలి కరచాలనం చేసేందుకు ముందుకు చాచగా.. నోదిర్‌బెక్ అవసరం లేదన్నట్లుగా తన కుర్చీలో కూర్చున్నాడు. ఈ గేమ్‌లో ఉజ్బెకిస్థాన్ గ్రాండ్ మాస్టర్‌పై వైశాలి విజయం సాధించింది. గేమ్ ఆరంభానికి ముందు ఎదురైన చేదు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని విజయం తర్వాత షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి ముందుకు రాలేదు.

# పాక్‌కు విండీస్ షాక్.. 35 ఏళ్లకు తొలి విజయం

**ముల్తాన్:** ముల్తాన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్‌కు షాక్ తగిలింది. పాక్‌పై విండీస్ 120 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను 11తో సమం చేసింది. పాకిస్థాన్ గడ్డపై కరేబియన్ జట్టు 35 ఏళ్లకు టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించడం విశేషం. దీనికంటే ముందు విండీస్ 1990 నవంబర్‌లో ఫైసలాబాద్‌లో జరిగిన టెస్టులో పాకిస్థాన్‌పై గెలిచింది. తర్వాత 1997, 2006లో పాక్ పర్యటనకు వెళ్లినా ఒక్క విజయం సాధించకుండానే ఇంటిముఖం పట్టింది. మళ్లీ ఇన్నాళ్లకు పాక్ గడ్డపై గెలిచి సంచలనం సృష్టించింది. 254 పరుగుల ఛేదనలో 76/4తో సోమవారం (మూడో రోజు) ఆటను ప్రారంభించిన పాకిస్థాన్.. 133 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో బాబర్ అజామ్ (31) టాప్ స్కోరర్. మహ్మద్ రిజ్వాన్ (25), కమ్రాన్ గులాం (19), సౌద్ షకీల్ (13), సల్మాన్ ఆఘా (15) పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ స్పిన్నర్లు జోమెల్ వారికన్ (5/35), కెవిన్ సింక్లైర్ (3/61), గుడాకేష్ మోటీ (2/35) పాక్‌ను దెబ్బకొట్టారు. ఈ మ్యాచ్‌లో విండీస్ గెలవడం అద్భుతమే అని చెప్పాలి. ఎందుకంటే తొలి ఇన్నింగ్స్‌లో 38/7 పీకల్లోతు కష్టాల్లో పడిన ఆ జట్టును టెయిలెండర్లు గుడాకేష్ మోటీ (55), కెమర్ రోచ్ (25), వారికన్ (36)లు ఆదుకున్నారు. దీంతో ఆ జట్టు 163 పరుగులు చేసి మళ్లీ పోటీలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 244 పరుగులు చేసింది. పాక్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 154 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 133 రన్స్‌కు కుప్పకూలింది.



# సిరీస్‌పై టీమిండియా కన్ను..!

## కాన్పూర్ వేదికగా ఇంగ్లాండ్‌తో మూడో టీ20 మ్యాచ్

**ముంబయి:** సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా వరుస విజయాలతో జోరుమీదున్నది. ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో ఇప్పటికే కోల్‌కతా, చెన్నైలో జరిగిన మ్యాచుల్లో ఘన విజయం సాధించింది. ఇక ప్రస్తుతం మూడో టీ20పై భారత్ దృష్టి సారించింది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి.. సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే కృతనిశ్చయంతో ఉన్నది. మరో వైపు ఇంగ్లాండ్ జట్టు మూడో టీ20లోనైనా బోణీ కొట్టాలని చూస్తున్నది. ఈ రెండు మ్యాచుల్లో బౌలింగ్‌లో భారత్ ఆకట్టుకుంది. ఇంగ్లాండ్ బ్యాటర్స్ భారీ స్కోర్ చేయకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులు చేయకుండా నిరోధించగలిగింది.



అయితే, టీమిండియాకు కెప్టెన్ సూర్యకుమార్ ఫామ్ ఆందోళనకరంగా మారింది. గతేడాది సూర్యకుమార్ టీమిండియా టీ20 జట్టు కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన సమయంలో బ్యాటింగ్‌తో అలరించాడు. కానీ, కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాక పరుగులు తీయడంలో ఇబ్బందిపడుతున్నాడు. టీ20ల్లో అత్యుత్తమ బ్యాటర్స్‌లో ఒకడైన సూర్యకుమార్.. 17 ఇన్నింగ్స్‌లో 26.18 సగటుతో 429 పరుగులు చేశాడు. పేలవమైన ఫామ్ కారణంగా సూర్యకుమార్ చాంపియన్స్ ట్రోఫీలో చోటు దక్కించుకోలేకపోయాడు. ఇంగ్లాండ్‌తో ప్రస్తుత టీ20 సిరీస్‌లోని తొలి రెండు మ్యాచుల్లోనూ పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. రాబోయే మ్యాచుల్లోనైనా బ్యాట్‌తో రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక మూడో టీ20 జనవరి 28న రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా మైదానంలో జరుగనున్నది. ఇంగ్లాండ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడుతున్నది. ఇంతకు ముందు రాజ్‌కోట్‌లో టీమిండియా ఐదు టీ20లు ఆడగా.. అందులో నాలుగింట్లో గెలిచి.. ఇక మ్యాచ్‌లో ఓడిపోయింది. ఈ మైదానంలో ఈ ఫార్మాట్‌లో ఇప్పటి వరకు ఇంగ్లాండ్‌తో ఆడలేదు. ఇరుజట్లు టీ20 మ్యాచ్‌లో ఆడుతుండడం ఇదే తొలిసారి. దాంతో మ్యాచ్‌లో పరుగుల వరద పారే అవకాశం ఉందని అంచనా. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన జట్టుకే విజయ అవకాశాలు ఉండగా.. టాస్ కీలకం కాబోతున్నది. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు మొదలవుతుంది. అంతకన్నా ముందు సాయంత్రం 6.30 గంటలకు టాస్ జరుగుతుంది. రాజ్‌కోట్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనున్నది. ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. డిస్నీ హాట్‌స్టార్ యాప్ (డిస్నీ ప్లస్ హాట్‌స్టార్)లో ఆన్‌లైన్‌లో చూడొచ్చు.

భారత జట్టు (అంచనా) : సంజు శాంసన్, (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రమణ్‌దీప్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి.

ఇంగ్లాండ్ జట్టు (అంచనా) : బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), జోస్ బట్లర్ (కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, జామీ స్మిత్, జామీ ఓవర్టన్, బ్రైడాన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

# టీమ్‌ఇండియాకు గొప్ప సూపర్‌స్టార్ దొరికాడు..

## తిలక్‌కు ఆ సత్తా ఉంది: అంబటి రాయుడు

**ముంబయి:** ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో కీలక ఇన్నింగ్స్ ఆడి భారత జట్టును గెలిపించిన తిలక్ వర్మపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఉత్కంఠభరితంగా సాగిన రెండో టీ20లో భారత్ రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 19.2 ఓవర్లలో ఛేదించింది. తిలక్ (72*; 55 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఆరంభంలో దూకుడుగా ఆడి ఇంగ్లాండ్ బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించిన తిలక్.. మరో ఎండ్‌లో వరుసగా వికెట్లు పడటంతో మ్యాచ్ చివర్లో ఉత్కంఠభరితంగా మారింది. ఈక్రమంలో టెయిలెండర్లతో కలిసి జట్టును గట్టెక్కించాడు. ఈ మ్యాచ్‌లో అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈనేపథ్యంలో తిలక్ వర్మపై భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల వర్షం కురిపించాడు. తిలక్ టీ20 ప్లేయర్ మాత్రమే కాదని.. ఆల్‌ఫార్మాట్ ప్లేయర్‌గా మారే సత్తా అతనికి ఉందన్నాడు. "టీమ్‌ఇండియాకు గొప్ప సూపర్‌స్టార్ దొరికాడని భావిస్తున్నా. అతను (తిలక్ వర్మ) టీ20 ప్లేయర్ మాత్రమే కాదు.. ఆల్‌ఫార్మాట్ ప్లేయర్ కాగలడు. ఇంగ్లాండ్‌తో రెండో టీ20లో గొప్ప పరిపక్వత ప్రదర్శించాడు. చాలా సంవత్సరాలపాటు భారత్‌కు మ్యాచ్ విన్నర్‌గా ఉండగల సత్తా అతనికి ఉంది. కాబట్టి ప్రతి ఫార్మాట్‌లో తిలక్‌కు అవకాశాలు ఇస్తూ మద్దతుగా నిలవాలి. అతను సూపర్‌స్టార్ క్రికెటర్. హైదరాబాద్‌కు ఆడుతున్నప్పటినుంచి అతడిని చూస్తున్నా. గత నాలుగు ఇన్నింగ్స్‌ల్లో అద్భుతంగా ఆడాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తిలక్‌పై నమ్మకం ఉంచాడు. తనపై పెట్టుకున్న నమ్మకానికి అతను న్యాయం చేస్తున్నాడు' అని రాయుడు స్టార్‌స్పోర్ట్స్‌తో అన్నాడు. భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టీ20 మంగళవారం (జనవరి 28) రాజ్‌కోట్‌లో జరగనుంది. మూడో మ్యాచ్‌లో గెలిచి మరో రెండు టీ20లు మిగిలివుండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని టీమ్‌ఇండియా పట్టుదలతో ఉంది.



# 'బుమ్రా వంద శాతం ఫిట్‌నెస్ సాధిస్తే అద్భుతమే'

**ముంబయి:** ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట టీమ్‌ఇండియాకు షాక్ తగిలేలా ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ మెగా టోర్నీలో ఆడటంపై ఇంకా స్పష్టత లేదు. బోర్డర్‌గావస్కర్ చివరి టెస్టు సందర్భంగా వెన్నెముకకు గాయం కావడంతో అతను మైదానం వీడిన సంగతి తెలిసిందే. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రాను ఎంపిక చేశారు. టోర్నీ ప్రారంభ సమయానికల్లా అతను కోలుకొని వంద శాతం ఫిట్‌నెస్ సాధిస్తాడని సెలక్టర్లతోపాటు బీసీసీఐ ఆశిస్తోంది. ఈనేపథ్యంలో భారత స్టార్ పేసర్ ఫిట్‌నెస్ గురించి ఒక అప్‌డేట్ బయటికి వచ్చింది. బుమ్రా పరిస్థితి గురించి బీసీసీఐ వైద్య బృందం న్యూజిలాండ్‌కు చెందిన ఆర్థోపెడిక్ సర్జన్ రోవాన్ షౌటెన్‌తో సంప్రదింపులు జరుపుతోందని బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ జాతీయమీడియాలో వార్తలొస్తున్నాయి. ఈక్రమంలో అతడిని న్యూజిలాండ్‌కు పంపించే యోచనలో ఉన్నట్లు ఆ కథనాలు పేర్కొంటున్నాయి. కివీస్ డాక్టర్ రోవాన్ షౌటెన్ ఇచ్చే నివేదికను బట్టి బుమ్రాను ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడించాలా? వద్దా అనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోనున్నట్లు తెలుస్తోంది. 2022 టీ20 ప్రపంచకప్‌నకు గాయం వల్ల బుమ్రా దూరమైన సమయంలో అతడికి శస్త్రచికిత్స చేసింది షౌటెన్ కావడం గమనార్హం. మరోవైపు.. ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి తక్కువ సమయమే ఉండటంతో బుమ్రా వంద శాతం ఫిట్‌నెస్ సాధిస్తే అద్భుతమే అని సెలక్టర్లకూ తెలుసంటూ బీసీసీఐ వర్గాలు జాతీయ మీడియాతో పేర్కొన్నాయి. 'బీసీసీఐ వైద్యబృందం న్యూజిలాండ్ డాక్టర్ రోవాన్ షౌటెన్‌తో టచ్‌లో ఉంది. బుమ్రాను న్యూజిలాండ్‌కు పంపాలని బోర్డు ప్లాన్ చేసింది. కానీ, అది ఇంకా జరగలేదు. ఇచ్చిన సమయంలోపు బుమ్రా వందశాతం ఫిట్‌గా మారితే అది అద్భుతమే అని సెలక్టర్లకు తెలుసు' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. బుమ్రాకు బ్యాకప్‌గా హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్‌ను సిద్ధం చేయాలని సెలక్టర్లు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.




# వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా స్మృతి మంధాన



**లండన్:** భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన 2024 సంవత్సరానికిగాను వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. లారా వోల్వార్డ్ట్ (దక్షిణాఫ్రికా), చమరి ఆటపట్టు (శ్రీలంక), అన్నాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా)తో పోటీపడి ఈ అవార్డును సొంతం చేసుకుంది. 28 ఏళ్ల మంధాన ఈ ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకోవడం ఇది రెండోసారి. 2018లో మొదటిసారిగా వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైంది. ఈ క్రమంలోనే మహిళల క్రికెట్‌లో సుజీ బేట్స్ (న్యూజిలాండ్) తర్వాత రెండోసారి ఈ అవార్డు అందుకున్న రెండో ప్లేయర్‌గా స్మృతి మంధాన నిలిచింది. మంధాన 2018, 2021 సంవత్సరాల్లో ఉమెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సొంతం చేసుకుంది. భారత వైస్ కెప్టెన్‌గా ఉన్న మంధాన గతేడాది వన్డేల్లో అదరగొట్టింది. 13 మ్యాచ్‌ల్లో 57.46 సగటుతో 747 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. ఇందులో నాలుగు సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలున్నాయి. పురుషుల విభాగంలో వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు అఫ్గానిస్థాన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ ఎంపికయ్యాడు.

# ఆఫ్ఘనిస్తాన్ ఆల్‌రౌండర్‌కు ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు




**ముంబై:** ఆఫ్ఘనిస్థాన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఓమర్‌జాయ్.. ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును గెలుచుకున్నాడు. పేస్ బౌలింగ్‌తో పాటు పవర్‌ఫుట్ బ్యాటింగ్‌తో అతను 2024లో బెస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇవాళ ఈ యేటి వన్డే క్రికెటర్ పేరును ప్రకటించింది. 24 ఏళ్ల ఆఫ్ఘనిస్తాన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా.. తన వన్డే కెరీర్‌ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుకున్నాడు. వన్డే క్రికెట్‌లో అతనో కీలక ప్లేయర్‌గా ఆవిర్భవించాడు.జాతీయ జట్టుకు అత్యధిక రన్స్ చేసిన రెండో ఆఫ్ఘన్ బ్యాటర్‌గా నిలిచాడు. గత ఏడాది అతను 417 రన్స్ స్కోర్ చేశాడు. ఇక బౌలింగ్‌లో 17 వికెట్లు తీసుకున్నాడు. 14 మ్యాచుల్లో అతను ఈ ఫీట్ అందుకున్నాడు. నిలకడగా రాణిస్తున్న అజ్మతుల్లా వల్ల.. ఆఫ్ఘన్ జట్టు నాలుగు సిరీస్‌లను గెలుచుకున్నది. ఐర్లాండ్, సౌత్ ఆఫ్రికా, బంగ్లాదేశ్, జింబాబ్వేతో జరిగిన సిరీస్‌ల్లో అజ్మతుల్లా కీలక పాత్ర పోషించాడు.గత ఏడాది మొత్తం అతను బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించాడు. బ్యాటింగ్‌లో 52.12 సగటుతో అతను స్కోరింగ్ చేశాడు. బౌలింగ్‌లో 20.47 యావరేజ్‌తో వికెట్లు తీసుకున్నాడు. శ్రీలంకతో జరిగిన ఓ వన్డే మ్యాచ్‌లో 149 రన్స్ చేయగా, దక్షిణాఫ్రికాతో జరిగిన ఓ మ్యాచ్‌లో అతను 50 బంతుల్లో 86 రన్స్ స్కోర్ చేశాడు.

# భారీ నష్టాల్లో సూచీలు.. 23 వేల దిగువకు నిఫ్టీ.. ₹10 లక్షల కోట్లు ఉఫ్!

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. బలహీన కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం, అమెరికా వాణిజ్య విధానంపై అనిశ్చితి వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్లు కోల్పోగా.. నిఫ్టీ 23 వేల పాయింట్ల దిగువకు చేరింది. దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఓ దశలో బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ 3 శాతం, బీఎస్‌ఈ స్మాల్ క్యాప్ 4 శాతం చొప్పున కుంగాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.10 లక్షల కోట్ల మేర ఆవిరై.. రూ.410 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 75,700.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,190.46) నష్టాల్లో ప్రారంభమైంది. అదే నష్టాల పరంపర రోజంతా కొనసాగింది. ఇంట్రాడేలో 75,267.59 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 824.29 పాయింట్ల నష్టంతో 75,366 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 263.05 పాయింట్లు కోల్పోయి 22,829.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 11 పైసలు బలహీనపడి 86.33 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్, జొమాటో, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్ షేర్లు నష్టాల్లో ముగియగా.. ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బీఐ, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 78.74 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2769 డాలర్ల వద్ద కొనసాగుతోంది.





కారణాలు ఇవే..

అమెరికాలోని అక్రమ వలసదారులకు తిప్పి పంపే విషయంలో తొలుత కొలంబియా వ్యతిరేకించడం, దానికి ప్రతిగా 25 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ బెదిరించడం, దాంతో కొలంబియా తన నిర్ణయాన్ని మార్చుకోవడం వంటి పరిణామాలు జరిగాయి. దేశాలను దారికి తెచ్చుకునే విషయంలో ట్రంప్ ఇలా బెదిరింపులకు దిగుతుండడంతో ఎప్పుడు ఏ దేశంపై ఉరుముతారోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఇప్పటికే ఇలాంటి హెచ్చరికలు కెనడా, మెక్సికోకు ఆయన జారీ చేసిన విషయం తెలిసిందే.

త్రైమాసిక ఫలితాల సీజన్‌లో వెలువడుతున్న కార్పొరేట్ ఫలితాలు ఏమాత్రం ఆశాజనకంగా లేకపోవడంతో మదుపర్లు నిరాశగా ఉన్నారు. దీనికి తోడు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై కూడా మదుపర్లకు పెద్దగా ఆశల్లేకపోవడం మార్కెట్లలో నిరాసక్తతకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బుధవారం వడ్డీ రేట్ల కోతపై నిర్ణయం వెలువరించనుంది. ఈ సారి ఎలాంటి కోతా ఉండకపోవచ్చన్న అంచనాలు ఉన్నాయి. అయితే, మున్ముందు ఎలా వ్యవహరిస్తారనే విషయంలో ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్లు వెలువడతాయనే దానిపై మార్కెట్లు చలించే అవకాశం ఉందని అనలిస్టులు చెబుతున్నారు. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. గత ట్రేడింగ్ సెషన్ నాటికి (జనవరి 24) సుమారు రూ.64 వేల కోట్ల ఈక్విటీలను వారు విక్రయించడం గమనార్హం. సమీప భవిష్యత్‌లో ఈ మొత్తాలు తగ్గుతాయని గానీ, మళ్లీ కొనుగోళ్లకు దిగుతారన్న అంచనాలు గానీ లేకపోవడం మార్కెట్లో ఈ పరిస్థితికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఏఐ కెమెరాతో ₹6 వేలకే లావా కొత్త ఫోన్..



**ముంబయి:** దేశీయ మొబైల్ తయారీ కంపెనీ లావా ఎంట్రీ లెవల్‌లో మరో స్మార్ట్ ఫోన్‌ను లాంచ్ చేసింది. గతేడాది డిసెంబర్‌లో యువ 2 పేరిట 5జీ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసిన ఆ సంస్థ.. తాజాగా యువ స్మార్ట్ పేరిట కొత్త ఫోన్ తీసుకొచ్చింది. ఆండ్రాయిడ్ 14 గో ఎడిషన్‌తో ఈ ఫోన్ పనిచేస్తుంది. 4జీ నెట్‌వర్క్‌కు మాత్రమే సపోర్ట్ చేస్తుంది. లావా యువ స్మార్ట్‌ఫోన్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో లభ్యమవుతుంది. గ్లాసీ బ్లూ, గ్లాసీ లావెండర్, గ్లాసీ వైట్ రంగుల్లో లభిస్తుంది. దీని పరిచయ ధరను రూ.6వేలుగా నిర్ణయించింది. ఏడాది వారెంటీతో వస్తోంది. ఇంటి దగ్గరే సర్వీస్ చేసి ఇస్తారు. ఇక స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. 6.75 అంగుళాల హెచ్‌డీ+ 60Hz రీఫ్రెష్ రేటుతో కూడిన డిస్‌ప్లే ఇచ్చారు. యూనిసోక్ 9863ఏ ఆక్టాకోర్ ప్రాసెసర్‌తో వస్తోంది. 3జీబీ ర్యామ్+ 3 జీబీ వర్చువల్ ర్యామ్‌తో వస్తోంది. 64జీబీ స్టోరేజీతో వస్తోంది. మైక్రో ఎస్‌డీ కార్డు ద్వారా 512జీబీ వరకు స్టోరేజీని పెంచుకోవచ్చు. వెనుక వైపు 13 ఎంపీ ఏఐ కెమెరా ఇస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ముందు వైపు సెల్ఫీల కోసం 5 ఎంపీ కెమెరా ఇచ్చారు. 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, యూఎస్‌బీ టైప్‌సి పోర్ట్, 10W ఛార్జింగ్ స్పీడ్‌తో ఈ ఫోన్ పనిచేస్తుంది. సైడ్ మౌంటెడ్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్, ఫేస్ అన్‌లాక్ సదుపాయం ఉంది.

# జోహో సీఈవో శ్రీధర్ వెంబు రాజీనామా..



**ముంబయి:** క్లౌడ్ ఆధారిత బిజినెస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవోగా శ్రీధర్ వెంబు వైదొలిగారు. కంపెనీ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆయన.. అదే సంస్థలో కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తన కంపెనీ చీఫ్ సైంటిస్ట్‌గా పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో వస్తున్న మార్పులతో పాటు తాము ఎదుర్కొంటున్న పలు సవాళ్లు, అవకాశాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తన వ్యక్తిగత గ్రామీణాభివృద్ధి మిషన్‌ను కొనసాగిస్తూనే పూర్తి సమయాన్ని ఆర్‌అండ్‌డీ కార్యక్రమాలపై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.

"సీఈవో పదవి నుంచి వైదొలుగుతున్నా.. సంస్థ పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) కార్యక్రమాలకు బాధ్యత వహించే చీఫ్ సైంటిస్ట్‌గా కొత్త పాత్రను పోషిస్తా. మా కంపెనీ సహ వ్యవస్థాపకుడు శైలేష్ కుమార్ దావే గ్రూపు కొత్త సీఈవోగా సేవలందిస్తారు. మరో సహ వ్యవస్థాపకుడు టోనీ థామస్ జోహో యూఎస్‌ను లీడ్ చేస్తారు. అలాగే, రాజేశ్ గణేశన్ మేనేజ్‌ఇంజిన్ డివిజన్‌ను, మణి వెంబు జోహో.కామ్ డివిజన్‌ను లీడ్ చేస్తారు" అని పేర్కొన్నారు.

# ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా



**లండన్:** భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్‌ను ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు వరించింది. 2024 సంవత్సరానికిగాను టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు అతను ఎంపికయ్యాడు. జో రూట్ (ఇంగ్లాండ్), కమిందు మెండిస్ (శ్రీలంక), హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్)లను వెనక్కినెట్టి బుమ్రా ఈ అవార్డును దక్కించుకున్నాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న ఆరో భారత క్రికెటర్‌గా బుమ్రా నిలిచాడు. రాహుల్ ద్రవిడ్ (2004), గౌతమ్ గంభీర్ (2009), వీరేంద్ర సెహ్వాగ్ (2010), రవిచంద్రన్ అశ్విన్ (2016), విరాట్ కోహ్లీ (2018) బుమ్రా కంటే ముందు ఈ అవార్డు అందుకున్నారు. 2024 ఐసీసీ టెస్టు జట్టులోనూ బుమ్రా చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. గతేడాది టెస్టుల్లో బుమ్రా అద్భుతమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. 13 మ్యాచ్‌ల్లో 71 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే 2024లో సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com


రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం
అనుసరిస్తున్న వ్యతిరేక వైకరికి నిరసనగా...
మహా ధర్నా
గౌ॥ శ్రీ॥ కేటీఆర్ గారికి
స్వాగతం -సుస్వాగతం
జై తెలంగాణ
TRS
గౌ॥ శ్రీ॥ కంచర్ల భూపాల్ రెడ్డి
మాజీ శాసన సభ్యులు
నల్లగొండ